

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :205 | సోమవారం నవంబర్ 23, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

థాంక్యూ మోదీజీ..!

బంగారం విషయంలో ముందే హెచ్చరించారు..

బంగారం కొనొద్దన్న మోదీ మాట.. ప్రజలకు భారీ ఊరట!

- మోదీ ముందుచూపుతో లక్షల మందికి ఆర్థిక ఊరట
- బంగారం కొనుగోళ్లపై హెచ్చరికతో భారీగా తగ్గిన ధరలు
- కిలోకు రూ.65 లక్షలు పతనమైన పసిడి ధర
- ప్రధాని సూచనతో అప్పుల ఊబిలో పడకుండా ప్రజలకు రక్షణ
- నగల వ్యాపారులు, ఇన్వెస్టర్లకు ప్రయోజనం
- మే నెలలో మోదీ చేసిన విజ్ఞప్తికి సానుకూల ఫలితాలు
- పెళ్లిళ్ల సీజన్‌లో సామాన్యులకు అందుబాటులోకి బంగారం



తాను సవాళ్లకే సవాలు విసిరే వ్యక్తినని, అలా చేయడాన్ని ఎప్పుడూ ఆపలేదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ తొలి ఐఐటీ.. పశ్చిమ బెంగాల్‌లోని 'ఐఐటీ– ఖరగ్‌పుర్' ప్లాటినం జూబ్లీ వేడుకలకు మోదీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "ఒకప్పుడు స్వాతంత్ర్య సమరయోధుల కోసం నిర్బంధ శిబిరం ఉన్న ప్రాంతంలోనే ఐఐటీ ఖరగ్‌పుర్‌ను నిర్మించారు. 75 ఏళ్ల ప్రయాణంలో ఈ ఐఐటీ ఎన్నో మైలురాళ్లను చేరుకుంది. దేశాభివృద్ధిలో, ఆవిష్కరణ రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది" అని ప్రధాని తెలిపారు.

2లో

జేడీయూ విలీనం కోసం

భాజపా 'ఏజెంట్లు' పనిచేస్తున్నారు

- ప్రశాంత్ కిశోర్



జేడీయూను కాషాయ పార్టీలో విలీనం చేసేందుకు నీతీశ్ పార్టీలోనే ఉన్న కొందరు భాజపా ఏజెంట్లు మార్గం సుగమం చేస్తున్నారని ఆరోపించారు. తద్వారా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నీతీశ్ కుమార్‌ను ప్రజల్లో కనిపించకుండా చేస్తున్నారని అన్నారు.

2లో

160 ఏళ్ల నాటి గణిత

సమస్యను పరిష్కరించిన ఏఐ!



వాషింగ్టన్: గణితంలో 160ఏళ్ల నాటి సమస్యను ఆంథ్రోపిక్ క్లాడ్ టూల్ ద్వారా పరిష్కరించినట్లు ఆ సంస్థలో పని చేస్తున్న గణిత శాస్త్రవేత్త లెవెంట్ అల్పోజ్ ప్రకటించారు. తాను రీమన్ హైపోథీసిస్‌కు ప్రూఫ్‌ను కనుగొన్నట్లు శుక్రవారం 4 పేజీల వివరణను తన వెబ్‌సైట్‌లో ఆయన పోస్టు చేశారు. "గత కొన్ని నెలలుగా నేను, క్లాడ్ కలిసి చాలా సమయాన్ని గడిపాం. కానీ ఈసారి ముగింపు దగ్గర క్లాడ్ నన్ను దాటేసింది"

2లో

గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి: పవన్ కల్యాణ్

ఏపీలో మున్సిపాలిటీ, పరిషత్ ఎన్నికల్లో కూటమి పక్షాలు సాధించిన అఖండ విజయం స్ఫూర్తిని పంచాయతీ ఎన్నికల్లోనూ కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మూడు విడతల్లోనూ ఎన్నికలు సామరస్యంగా జరిగేలా చూడాలని సూచించారు.



పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జనసేన ముఖ్య నేతలతో పవన్ కల్యాణ్ ఈరోజు (ఆదివారం) మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జనసేన కేడర్‌కు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 26వ తేదీన జరిగే మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు జనసేన శ్రేణులు, నాయకులు సర్వ సన్నద్ధంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల అనంతరం కూడా గ్రామాల్లో ప్రశాంత పరిస్థితి ఉండే విధంగా ఈ ఎన్నికలు సాగాలని సూచించారు. కూటమి పక్షాల ఐక్యతకు ఈ ఎన్నికలు ఒక నిదర్శనంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల సందర్భంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు...

2లో

ఐటీఐ విద్యార్థులకూ ఐఐటీ గ్రాడ్యుయేట్లతో సమాన గౌరవం దక్కాలి: మంత్రి నారా లోకేశ్

ఏఐ యుగంలో సాంకేతిక నైపుణ్యాలకు మరింత ప్రాధాన్యత పెరుగుతోందని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఐఐటీ గ్రాడ్యుయేట్లకు లభించే గౌరవం ఐటీఐ విద్యార్థులకు కూడా దక్కాలని, వృత్తి విద్యను తక్కువగా చూసే ధోరణి మారాలని పిలుపునిచ్చారు.ఐఐటీ విద్యార్థులకు లభించే గౌరవం, గుర్తింపు ఐటీఐ విద్యార్థులకు కూడా సమానంగా దక్కాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. నైపుణ్య ఆధారిత విద్య, వృత్తి విద్యకు సమాజంలో మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. దీనిని ప్రస్తావించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు.



వివరాలు 2 లో..

డిగ్రీల కంటే స్కిల్స్‌కే విలువ

- ఏఐ వచ్చినా నైపుణ్యం ఉన్నవారికి ఢోకా లేదు
- చిప్ నుంచి షిప్ దాకా అన్నీ తయారు చేద్దాం
- విద్యార్థులకు మోదీ పిలుపు
గుమస్తాలను తయారుచేసేలా బ్రిటిష్ విద్య



లఖ్‌నవూ: విశ్వవిద్యాలయాల నుంచి డిగ్రీ పట్టాలు పొందినవారికంటే మన దేశంలోని ఐటీఐలలో వృత్తివిద్య నైపుణ్యం సాధించిన కార్మికులకే ఇప్పుడు ప్రపంచం పెద్దపీట వేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. 'ప్లంబర్లకు ఇప్పటికే కొరత వచ్చింది. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల ఉద్యోగ మార్కెట్ స్వరూప స్వభావాలు మారిపోయినా సరైన నైపుణ్యం ఉన్నవారి జీవనోపాధిని ఎవరూ లాక్కొనిపోలేరు. వృత్తి నిపుణత ఎప్పటికీ కీలకంగానే ఉంటుంది' అని పేర్కొన్నారు.పనుల కోసం పట్టభద్రులను కాకుండా ఐటీఐలలో శిక్షణ పొందినవారిని పంపాల్సిందిగా అనేక దేశాలు అభ్యర్థిస్తున్నాయని చెప్పారు. శనివారం ఆయన పశ్చిమబెంగాల్, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌లలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. దేశంలో మొట్టమొదటిదైన ఖరగ్‌పుర్ ఐఐటీకి తొలుత వెళ్లి, ప్లాటినం జూబ్లీ ఉత్సవంలో ప్రసంగించారు.

కేసీఆర్, జగన్ హయాంలోనే పల్నాడు వాటర్ గ్రిడ్ మొదలైంది

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఎన్టీఆర్, వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైన పలు కార్యక్రమాలను ప్రస్తుతం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఏపీ ప్రాజెక్టుల అంశంపై మాట్లాడుతూ.. పల్నాడు వాటర్ గ్రిడ్ పథకం 2022లో కేసీఆర్, జగన్ హయాంలోనే ప్రారంభమైందని..



మిగతాది 2లో

హైదరాబాద్: కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలను వందశాతం పాటిస్తామని.. మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన రాజకీయ వ్యవహారాల కమిటీ, పీసీసీ సలహా కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తల కోసమే తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మంచి విషయాలను మైక్‌లో చెప్పాలని, చెడు విషయాలను చెవిలో చెప్పాలని నేతలకు సూచించారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు.ఎన్టీఆర్, వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైన పలు కార్యక్రమాలను ప్రస్తుతం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఏపీ ప్రాజెక్టుల అంశంపై మాట్లాడుతూ..

రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా మంత్రి తుమ్మల నయా ప్రతిపాదన



2లో

హైదరాబాద్, ఆయిల్‌పామ్ రైతులకు విద్యుత్ లైన్ల సమస్యకు పరిష్కారం చూపే దిశగా తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రతిపాదన చేశారు. బహిరంగ విద్యుత్ తీగల స్థానంలో ఏబీ కేబుల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి ఈ ప్రతిపాదనను తీసుకువచ్చారు. ఈరోజు (ఆదివారం) మంత్రి తుమ్మల ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ లైన్ల కారణంగా ఆయిల్‌పామ్ తోటల్లో మొక్కల సంఖ్య తగ్గుతోందని తెలిపారు. దీనివల్ల ఎకరాకు 6 నుంచి 8 మొక్కలు నాటే అవకాశాన్ని అన్నదాతలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు.ఏబీ కేబుల్స్ ఏర్పాటుతో సాగు భూమిని పూర్తిస్థాయిలో వినియోగించడానికి అవకాశం ఉంటుందని మంత్రి తుమ్మల వివరించారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

'ఇండియా'కు దారి చూపిన ఓట్ చోరీ



ఓట్ చోరీకి వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసనలతో సర్ ప్రక్రియ పట్ల సుప్రీంకోర్టు దృక్పథం మారింది. 13.30 కోట్ల మంది పౌరులు ఓటుహక్కు కోల్పోయేందుకు కారణమైన ఆ సవరణ ప్రక్రియలోని విధి విధానాలు కొన్నిటిని రద్దు చేసేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సైతం నిర్ణయించి, దిద్దుబాటు చర్యలూ చేపట్టింది. నియమం ప్రకారం అయితే ఓటర్ల సంఖ్య వయోజన జనాభాకు ఇంచుమించు సరిసమానంగా ఉండి తీరాలి.

మరి సర్ ప్రక్రియ అమలుపూర్తయిన అనంతరం ప్రతి రాష్ట్రంలోను వయోజన జనాభా --ఓటర్ల నిష్పత్తి ఎలా ఉండనున్నది? ఆ నిష్పత్తి 100 శాతానికి చేరువలో ఉన్నట్టయితే తుది జాబితాలు లోపరహితమైనవని విశ్వసించవచ్చు. లేనిపక్షంలో అవి లోపభూయిష్ఠమైనవి అనేందుకు సంకోచించనవసరం లేదు.

ఓటర్ జాబితాల నుంచి తొలగింపునకు గురైన ఓటర్లలో (మృతులు మినహా) అత్యధికుల పేర్లు మళ్లీ జాబితాలలో చేరనున్నాయి. తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి, తప్పులు జరిగి ఉంటే వాటిని సరిదిద్దుతారని, ఈసీఐ ఇచ్చిన హామీ ద్వారా సర్ తుది జాబితాలు సక్రమంగా ఉండేందుకు అవకాశమున్నదనే నమ్మకం కలుగుతోంది. మంచిదే. అయినా, సర్ రాజ్యాంగవిహితంగా అమలవుతున్నదని మొదటినుంచీ వాదించిన ఈసీఐ ఇప్పుడు ఈ చర్యలు ఎందుకు తీసుకుంటున్నట్టు? తన తప్పులకు ప్రాయశ్చితం చేసుకుంటోందా? లేక, సర్‌లో అన్యాయం కొనసాగితే ప్రజలు మరింతగా ఆగ్రహ భార్గవులు అవుతారని భయపడిందా? ఏమైనా కావచ్చు కానీ ఒకటి మాత్రం స్పష్టం: తొలగింపులకు గురైన ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలలో చేర్చడం వల్ల ఓట్ చోరీ వ్యతిరేక ఉద్యమం 2029 నాటికి తన ప్రభావశీలతను పూర్తిగా కోల్పోవడం ఖాయమని భారతీయ జనతా పార్టీ విశ్వసిస్తున్నది.

2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో 'భారత రాజ్యాంగం ప్రమాదంలో పడింది' అన్న అంశం ప్రజలను అమితంగా కలవరపరిచింది. స్వాతంత్ర్య నిర్మాతలు, గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థాపకుల ఆశయాలు, అభీష్టాలు వమ్మయిపోతున్నాయనే భావన ప్రజల మనసుల్లో నెలకొన్నది. దీనికితోడు అవధులు లేని అవినీతి, అదుపు లేని ధరల పెరుగుదల, పెచ్చరిల్లిన నిరుద్యోగం, గ్రామీణ శ్రామిక, పట్టణ కార్మిక జనావళికి ఎదురూ బొదురూ లేని వేతనాలు, వ్యవసాయ ఆదాయాలు తగ్గిపోవడం, రోడ్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కొరవడడం, సమాజ జీవితంలో సర్వత్రా నేరపూరిత కార్యకలాపాలు పెరిగిపోవడం మొదలైనవి అన్ని రాష్ట్రాల ప్రజలనూ వేధించాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారింది. అయితే ప్రజల అసంతృప్తి, ఆగ్రహం ఆ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించలేకపోయాయి.

నేడు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం

ఈ నెల 26న జరగనున్న కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల విధుల్లో పాల్గొనే నగర ఓటర్లైన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సోమవారం (23వ తేదీ) పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. విక్టోరియా వాటర్ వర్క్స్ ఆవరణలోని స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. అర్హులైన ఉద్యోగులు తమ ఎన్నికల విధుల ఉత్తర్వులు, ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్), ప్రభుత్వ గుర్తింపు కార్డులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ కోరుతున్నారు. .

గిద్దలూరు మున్సిపల్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

నేడు 11 గంటలకు చైర్‌పర్సన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం..

వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక



గిద్దలూరు పురపాలక సంఘ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గిద్దలూరు పురపాలక సంఘ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంతో పాటు వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.

కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ..

నేడు ఉదయం 11 గంటలకు గిద్దలూరు పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఇ.వి రమణ బాబు, పురపాలక శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐటీఐ విద్యార్థులకూ ఐఐటీ గ్రాడ్యుయేట్లతో సమాన గౌరవం దక్కాలి: మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి

ఏఐ యుగంలో సాంకేతిక నైపుణ్యాలకు మరింత ప్రాధాన్యత పెరుగుతోందని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఐఐటీ గ్రాడ్యుయేట్లకు లభించే గౌరవం ఐటీఐ విద్యార్థులకు కూడా దక్కాలని, వృత్తి విద్యను తక్కువగా చూసే ధోరణి మారాలని పిలుపునిచ్చారు.ఐఐటీ విద్యార్థులకు లభించే గౌరవం, గుర్తింపు ఐటీఐ విద్యార్థులకు కూడా సమానంగా దక్కాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. నైపుణ్య ఆధారిత విద్య, వృత్తి విద్యకు సమాజంలో మరింత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. దీనిని ప్రస్తావించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుతం ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాంకేతిక మార్పుల దిశగా వేగంగా అడుగులు వేస్తోందని, ఈ నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలు కలిగిన కార్మికులకు భవిష్యత్తులో విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. పరిశ్రమలు, తయారీ రంగాల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరం మరింత పెరగనుందని, కేవలం అకడమిక్ విద్యకే కాకుండా వృత్తి విద్యకు కూడా సముచిత గుర్తింపు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఐటీఐ విద్యను అభ్యసించే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు వారు ఎంచుకున్న వృత్తి పట్ల గర్వపడేలా సమాజంలో సానుకూల దృక్పథం ఏర్పడాలని లోకేశ్ పేర్కొన్నారు

కేసీఆర్, జగన్ హయాంలోనే పల్నాడు వాటర్ గ్రిడ్ మొదలైంది: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలను వందశాతం పాటిస్తామని.. మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో నిర్వహించిన రాజకీయ వ్యవహారాల కమిటీ, పీసీసీ సలహా కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తల కోసమే తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మంచి విషయాలను మైక్‌లో చెప్పాలని, చెడు విషయాలను చెవిలో చెప్పాలని నేతలకు సూచించారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు.ఎన్టీఆర్, వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైన పలు కార్యక్రమాలను ప్రస్తుతం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఏపీ ప్రాజెక్టుల అంశంపై మాట్లాడుతూ.. పల్నాడు వాటర్ గ్రిడ్ పథకం 2022లో కేసీఆర్, జగన్ హయాంలోనే ప్రారంభమైందని.. జల్ జీవన్ మిషన్ కింద రూ.1,580 కోట్లకు సంబంధించిన జీవో కూడా అప్పుడే వచ్చిందని వివరించారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు కూడా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారని, 299 టీఎంసీల నీటి వినియోగానికి కేసీఆర్ సంతకం చేయడం ఆధారంగానే ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారని ఆరోపించారు. తెలంగాణలో ప్రాజెక్టుల భూసేకరణకు కూడా కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు

రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా మంత్రి తుమ్మల నయా ప్రతిపాదన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, ఆయిల్‌పామ్ రైతులకు విద్యుత్ లైన్ల సమస్యకు పరిష్కారం చూపే దిశగా తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రతిపాదన చేశారు. బహిరంగ విద్యుత్ తీగల స్థానంలో ఏబీ కేబుల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి ఈ ప్రతిపాదనను తీసుకువచ్చారు. ఈరోజు (ఆదివారం) మంత్రి తుమ్మల ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ లైన్ల కారణంగా ఆయిల్‌పామ్ తోటల్లో మొక్కల సంఖ్య తగ్గుతోందని తెలిపారు. దీనివల్ల ఎకరాకు 6 నుంచి 8 మొక్కలు నాటే అవకాశాన్ని అన్నదాతలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు.

ఏబీ కేబుల్స్ ఏర్పాటుతో సాగు భూమిని పూర్తిస్థాయిలో వినియోగించడానికి అవకాశం ఉంటుందని మంత్రి తుమ్మల వివరించారు. నిర్మల్ జిల్లా కనకాపూర్‌లో క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ సమస్య వెలుగులోకి వచ్చిందని అన్నారు. 20 ఆయిల్‌పామ్ మొక్కల ద్వారా 35 ఏళ్లలో రూ.27.45 లక్షల స్థూల ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. విద్యుత్ లైన్‌ను ఏబీ కేబుల్‌గా మార్చేందుకు అయ్యే ఖర్చు కేవలం రూ.1.45 లక్షలని తెలిపారు. ఏబీ కేబుల్స్‌తో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్లు, అగ్నిప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని అన్నారు.

అన్నదాతలపై భారం పడకుండా సబ్సిడీ లేదా ఛార్జీల మినహాయింపునకు ప్రతిపాదన చేస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. డిస్కంల స్టోర్ల ద్వారా నాణ్యమైన ఏబీ కేబుల్స్‌ను సరఫరా చేయాలని సూచించారు. విద్యుత్, ఉద్యాన శాఖల సమన్వయంతో తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ లైన్లను గుర్తిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ఆయిల్‌పామ్ రైతులకు అదనపు ఆదాయం వస్తుందని వివరించారు. వ్యవసాయ కార్మికులకు మెరుగైన భద్రతే తమ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు...

బంగారం విషయంలో ముందే హెచ్చరించారు.. థాంక్యూ మోదీజీ..!

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే తప్ప బంగారం కొనుగోలు చేయవద్దని హెచ్చరించి లక్షల మంది అప్పుల పాలుకాకుండా ప్రధాని మోదీ కాపాడారని సీటీఐ (ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ) ధన్యవాదాలు తెలిపింది. ఈ విజ్ఞప్తి నగల వ్యాపారులు, ఇన్వెస్టర్లు నష్టాలబారిన పడకుండా బాగా ఉపయోగపడిందని సదరు సంస్థ ఓ లేఖలో పేర్కొంది.మోదీ ముందు చూపు వల్లే ఇది సాధ్యమైందని సీటీఐ చైర్మన్ బ్రిజేశ్ గొయల్ లేఖలో అభివర్ణించారు. బంగారంపై ప్రధాని హెచ్చరించేనాటికి ధర కిలో 1.90 కోట్లుగా ఉందని.. ఆ తర్వాత ఆ ధర పడుతూ ప్రస్తుతం సుమారు 1.25 కోట్లకు చేరిందన్నారు. అంటే కిలోకు రూ.65 లక్షల వరకు ధర పతనమైందని తెలిపారు. నాడు ప్రధాని మాటను పెడచెవిన పెట్టి కొనుగోలు చేసినవారు నేడు లక్షల్లో నష్టాలను చవిచూస్తున్నారని చెప్పారు. వ్యాపారం కోసం ముందస్తుగానే భారీగా బంగారం కొనుగోళ్లు చేయకుండా ప్రధాని పిలుపు అడ్డుకొందన్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం చాలా కుటుంబాలకు అందుబాటు ధరల్లోకి వచ్చిందని గొయల్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ లఖ్‌నవూలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో బంగారం ధరలపై కీలక వ్యాఖ్యలు చేశారు. మే నెలలో తాను చేసిన విజ్ఞప్తి మేరకు దేశ ప్రజలు బంగారం కొనుగోళ్లను నిలిపివేశారని, ఇప్పుడు వాటి ధరలు తగ్గాయని పేర్కొన్నారు. తన మాట విన్న ప్రజలు డబ్బును ఆదా చేసుకోగలిగారని చెప్పారు. ఒక్క ఏడాది పాటు అవసరం లేకపోతే బంగారం కొనకండి అని గతంలో చెప్పినట్లు గుర్తుచేశారు. ఇది పాటించిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని.. ఆ సలహాతో డబ్బు ఆదా అయిందని తనతో చెబుతున్నారని వివరించారు.

డిగ్రీల కంటే స్కిల్స్‌కే విలువ

మొదటిపేజీ తరువాయి

లఖ్‌నవూ: విశ్వవిద్యాలయాల నుంచి డిగ్రీ పట్టాలు పొందినవారికంటే మన దేశంలోని ఐటీఐలలో వృత్తివిద్య నైపుణ్యం సాధించిన కార్మికులకే ఇప్పుడు ప్రపంచం పెద్దపీట వేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. 'ప్లంబర్లకు ఇప్పటికే కొరత వచ్చింది. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల ఉద్యోగ మార్కెట్ స్వరూప స్వభావాలు మారిపోయినా సరైన నైపుణ్యం ఉన్నవారి జీవనోపాధిని ఎవరూ లాక్కొనిపోలేరు. వృత్తి నిపుణత ఎప్పటికీ కీలకంగానే ఉంటుంది' అని పేర్కొన్నారు.పనుల కోసం పట్టభద్రులను కాకుండా ఐటీఐలలో శిక్షణ పొందినవారిని పంపాల్సిందిగా అనేక దేశాలు అభ్యర్థిస్తున్నాయని చెప్పారు. శనివారం ఆయన పశ్చిమబెంగాల్, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌లలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. దేశంలో మొట్టమొదటిదైన ఖరగ్‌పుర్ ఐఐటీకి తొలుత వెళ్లి, ప్లాటినం జూబ్లీ ఉత్సవంలో ప్రసంగించారు. బిహార్‌లోని వైశాలీలో 'నీతీశ్ సేతు' వంతెన ప్రారంభోత్సవంలో, యూపీలోని లఖ్‌నవూలో 'నేషనల్ స్కిల్ కాన్వొకేషన్' వేదికలో ప్రసంగించారు.

గుమస్తాలను తయారుచేసేలా బ్రిటిష్ విద్య

"స్వర్ణయుగంలో ఉన్న మన దేశంపైకి అసూయతో దండెత్తి వచ్చినవారు ముందుగా సంప్రదాయ కళల్ని, నైపుణ్యాన్ని దెబ్బతీశారు. మన నిపుణుల బొటనవేళ్లనూ నరికేశారు. బ్రిటిష్‌వాళ్లు ఈ విధానాన్ని కాస్త మార్చి.. గుమస్తాలను తయారుచేసే విద్యావ్యవస్థను ప్రవేశపెట్టారు. కాలం మారుతోంది.. కోటు, టై ధరించి సర్టిఫికెట్లు పట్టుకుని తిరిగేవారికంటే నిజమైన నైపుణ్యం ఉన్నవారికి ఎక్కువ విలువ లభిస్తుంది. నైపుణ్య విద్యకు సమాజంలో విలువ పెరిగేలా చేస్తున్నాం. ఐటీఐల్లో చదువుతున్నవారూ ఐఐటీ విద్యార్థుల స్థాయిలో గౌరవాన్ని పొందాలి. ప్రపంచానికి నైపుణ్య రాజధానిగా మారే దిశగా భారత్ పయనిస్తోంది. ప్రపంచ నైపుణ్య పోటీలను 2027లో గ్రేటర్ నొయిడాలో నిర్వహించనున్నాం" అని మోదీ వెల్లడించారు. బులక్ కార్ట్ (ఎడ్లబళ్లు) నుంచి బులెట్ ట్రైన్ల శకానికి, సాధారణ ఉత్తరాల నుంచి సామాజిక మాధ్యమ సందేశాల వరకు దేశం ఎంతో దూరం ప్రయాణించిందని గుర్తుచేశారు. సవాళ్లకు సవాల్ విసరకుండా తాను నిబ్బరంగా కూర్చోలేనని చెప్పారు. సవాళ్ల అంతు చూడటంలోనే తనకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.

గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి: పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

అమరావతి, ఏపీలో మున్సిపాలిటీ, పరిషత్ ఎన్నికల్లో కూటమి పక్షాలు సాధించిన అఖండ విజయం స్ఫూర్తిని పంచాయతీ ఎన్నికల్లోనూ కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మూడు విడతల్లోనూ ఎన్నికలు సామరస్యంగా జరిగేలా చూడాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జనసేన ముఖ్య నేతలతో పవన్ కల్యాణ్ ఈరోజు (ఆదివారం) మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జనసేన కేడర్‌కు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ నెల 26వ తేదీన జరిగే మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు జనసేన శ్రేణులు, నాయకులు సర్వ సన్నద్ధంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల అనంతరం కూడా గ్రామాల్లో ప్రశాంత పరిస్థితి ఉండే విధంగా ఈ ఎన్నికలు సాగాలని సూచించారు. కూటమి పక్షాల ఐక్యతకు ఈ ఎన్నికలు ఒక నిదర్శనంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల సందర్భంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు..

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం నవంబర్ 23, 2026

సోయి లేకుండా , తాగి ఇష్టం వచ్చినట్లు అద్దంకి దయాకర్ మాట్లాడుతున్నాడు

బీఆర్ఎస్ నేత గౌతమ్ ప్రసాద్

హైదరాబాద్ నవంబర్ 22 జన తెలంగాణ

అద్దంకి దయాకర్ హరీష్ రావు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడనీ నిప్పులు చెరిగారు
సోయి లేకుండా , తాగి ఇష్టం వచ్చినట్లు అద్దంకి దయాకర్ మాట్లాడాడనీ ఆగ్రహం వ్యక్తం చేశారు
తాగి వాగడం తప్ప అద్దంకి దయాకర్ చేసేది ఏం ఉండదని
సిద్దిపేటలో హరీష్ రావు పని అయిపోయిందని అద్దంకి దయాకర్ జోస్యం చెప్తున్నాడు.
ఇమ్లీ బస్టాండ్ , వీ+దీూ దగ్గర జోస్యం చెప్పుకుంటే అద్దంకి దయాకర్ కు ఉపాధి దొరుకుతుందనీ
సిద్దిపేటలో ఓటమి ఎరగని నాయకుడు హరీష్ రావు.
రెండు సార్లు గాదరి కిషోర్ పై చిత్తు చిత్తుగా ఒడినోడు అద్దంకి దయాకర్. అని గుర్తు చేశారు
దొడ్డిదారిన ఎమ్మెల్సీ పదవి తెచ్చుకున్నాడు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూట్లు నాకే వ్యక్తి అద్దంకి దయాకర్. అని తెలిపారు
అడ్డంగా పెరిగి, అడ్డమైన ఆలోచనలే ఉంటాయి. అని
తెలంగాణ ప్రజలకు ఏమైనా మంచి పనైనా చేశావా.
చంద్ర బాబు నాయుడు చెప్పులు రేవంత్ రెడ్డి మోస్తే.
రేవంత్ రెడ్డి చెప్పులు అద్దంకి దయాకర్ మోస్తున్నాడు. అని
సిగ్గులేదా జీడిగింజ అంటే.... నల్లగా ఉన్న నాకేం సిగ్గునట్లు అద్దంకి దయాకర్ వైఖరి.
కృష్ణా జలాలను చంద్ర బాబు నాయుడు అక్రమంగా కుప్పంకు తీసుకొని పోతుంటే.... ఏనాడైనా అద్దంకి దయాకర్ మాట్లాడిండా....? అని
తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్ ఎలా అవుతాడు....?
పట్టపగలు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలను నీళ్లు దోచుకొని పోతుంది.
తెలంగాణ రాష్ట్ర కోసం పదవులను గడ్డిపోచల వదులుకున్న వ్యక్తి హరీష్ రావు.
తెలంగాణ ప్రజల పై రైఫిల్ ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డికి అద్దంకి



దయాకర్ ఊడిగం చేస్తున్నాడనీ ధ్వజమెత్తారు
తెలంగాణ ఉద్యమమే లేకపోతే అద్దంకి దయాకర్ ఎక్కడోడు..?
అద్దంకి దయాకర్ ను వెలుగులోకి తెచ్చిందే కేసీఆర్.
సినిమాలో వేషాల కోసం చిల్లర అడ్డుకొని వ్యక్తి అద్దంకి దయాకర్.
కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని అద్దంకి దయాకర్ హరీష్ రావు దగ్గర చెప్పుకున్నాడు. గుర్తు చేశారు
రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు పోలేమని చెప్పాడు.
బిఆర్ఎస్ టికెట్ ఇవ్వమని అద్దంకి దయాకర్ , ఆయన సతీమణి కలిసి హరీష్ రావు దగ్గరకు వచ్చిన మాట నిజం కాదా.
హరీష్ రావు దగ్గర ఆర్థిక సహాయం తీసుకున్నది నిజం కాదా. అని అన్నారు
తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోవడానికి కారణమే కాంగ్రెస్.
రేవంత్ రెడ్డి ఆడుతున్న రాజకీయ క్రీడలో అద్దంకి దయాకర్ ఒక పావులా ఆడుతున్నాడు. అని
అద్దంకి దయాకర్ కు గౌతమ్ ప్రసాద్ బహిరంగ సవాల్.
రేవంత్ రెడ్డికి దమ్ముంటే సిద్దిపేటలో పోటీ చెయ్యమని చెప్పు. అనీ సవాలు విసిరారు
సిద్దిపేటలో పోటీ చేసేందుకు దమ్ము , దైర్యం ఉందా అద్దంకి దయాకర్.
ఎమ్మెల్సీ పదవి తెచ్చుకునేందుకు కోమటిరెడ్డి బ్రదర్స్ కాళ్ళు పట్టుకున్నావు.
చింపాంజీ , అద్దంకి దయాకర్ ఒకటే దానికి బుద్ధి ఉండదు.... అద్దంకి దయాకర్ కు బుద్ధి ఉండదు. అని అన్నారు
రేవంత్ రెడ్డి దగ్గరకు హరీష్ రావు వచ్చి నిధులు అడుక్కోవాలని అంటున్నావు అని
సొంత పార్టీ ఎమ్మెల్యేలకు నిధులు ఇస్తే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి ఎందుకు బయటకు వచ్చారు....?
రేవంత్ రెడ్డి పైన రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పే దమ్ము ఉందా.
రేవంత్ రెడ్డి దగ్గర విద్యా శాఖ పెట్టుకొని కూతురితో ఇంటర్నేషనల్ స్కూళ్లు పెట్టిస్తున్నాడు. అని మండిపడ్డారు
దీని పై మాట్లాడే దమ్ము అద్దంకి దయాకర్ కు ఉందా.
నిధుల కోసం రేవంత్ రెడ్డి దగ్గరకు హరీష్ రావు పోవాల్సిన అవసరం లేదనీ
హరీష్ రావు దగ్గరకే రేవంత్ రెడ్డి వచ్చాడు, సిద్దిపేటలో సభ పెట్టుకున్నాడు.
హరీష్ రావు త్యాగం పోరాటం గురించి రాష్ట్ర ప్రజలకు తెలుసు.
శ్రీ శ్రీ అన్నట్లు ఢిల్లీకి రేవంత్ రెడ్డి బానిస అయితే.... రేవంత్ రెడ్డికి అద్దంకి దయాకర్ బానిస. అని అన్నారు
బల్మూరి వెంకట్ హరీష్ రావు పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు.
బల్మూరి వెంకట్ కబ్జాల గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. అని
బల్మూరి వెంకట్ కారుకు ఆక్సిడెంట్ అయితే కేటీఆర్ కు ఏం సంబంధం .
కేటీఆర్ పై బుద్ధి లేకుండా
బల్మూరి వెంకట్ మాట్లాడుతున్నాడు. అని నిప్పులు చెరిగారు

ఇంటర్మీడియట్ బోర్డు రద్దు చేయడం రేవంత్ అహంకార పూరిత నిర్ణయం

ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్

హైదరాబాద్ నవంబర్ 22 జన తెలంగాణ

ఇంటర్మీడియట్ బోర్డు రద్దు చేయడం రేవంత్ అహంకార పూరిత నిర్ణయం అని మండిపడ్డారు
ఏ పథకాన్నైనా పాలసి నైనా ప్రవేశ పెట్టేపుడు విస్తృతమైన చర్చలు జరపాలనీ
పాలసి మార్చేపుడు జరిగే పర్య వసానాలపై అభిప్రాయాలు తెలుసుకోవాలనీ
రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్రంలో హిట్లర్ లా పాలసి లపై ఫత్వాలు జారీచేస్తున్నారు
కే బీ ఆర్ పార్కు చుట్టూ రోడ్డు విస్తరణ పనుల్లో రేవంత్ 300 కోట్ల ప్రజా ధనాన్ని వృధా చేసినట్టే ఇంటర్ బోర్డు పై ఏకపక్ష నిర్ణయాన్ని తీసుకున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు
.ఇంటర్మీడియట్ బోర్డు రద్దు చేయడం రేవంత్ అహంకార పూరిత నిర్ణయం
విద్యా శాఖ కు పూర్తి స్థాయి మంత్రి ఉండాలి కానీ రేవంత్ తన దగ్గర పెట్టుకుని వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాడు
బడ్జెట్ లో విద్యా శాఖకు 15 శాతం కేటాయిస్తామని 8 శాతం కూడా కేటాయించలేదు అని మండిపడ్డారు
ఉస్మానియా యూనివర్సిటీ కి వెయ్యి కోట్ల నిధుల హామీ జీవో లకే పరిమితమయ్యింది
యూనివర్సిటీ ల్లో నియామకాలు వంతుల వారీగా చేయడం ఉన్నత విద్యను భ్రష్టు పట్టించడమే
కేంద్రం లో స్మృతీ ఇరానీ విద్యాశాఖ మంత్రిగా ఉన్నపుడు ఆమె విద్యార్హతల పై కాంగ్రెస్ ఆరోపణలు గుప్పించింది అని తెలిపారు
విద్యార్హతలు లేని రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉండటాన్ని బీజేపీ ప్రశ్నించదా ?
స్మృతి ఇరానీ విద్యా శాఖ మంత్రిగా ఉంటే ప్రశ్నించిన రాహుల్ గాంధి రేవంత్ ను విద్యాశాఖ మంత్రిగా తెలంగాణ పై ఎందుకు రుద్దుతున్నారు ?



.గురుకుల టెండర్లలో వేల కోట్ల కుంభకోణం తో పాటు విద్యాశాఖ లో అనేక అవకతవకలు జరిగినపుడు రేవంత్ కు విద్యా శాఖ మంత్రిగా కొనసాగే అర్హత ఉందా ? అని విమర్శించారు
.పీవీ నరసింహ రావు 1968 లో అనేక చర్చల తర్వాత ఇంటర్మీడియట్ బోర్డు ను ఏర్పాటు చేశారు
కాంగ్రెస్ తెచ్చిన ఇంటర్ బోర్డును కాంగ్రెస్సే రద్దు చేసిందనీ ధ్వజమెత్తారు
నేను ఇంటర్మీడియట్ బోర్డు రద్దు పై ప్రభుత్వానికి లేఖ రాసినా ఇప్పటి వరకు స్పందన లేదు
విద్యాశాఖ మంత్రిగా కోదండ రామ్ కో ఎమ్మెల్సీగా చేసి శ్యామ్ మోహన్ కో అవకాశం ఇవ్వాలి అని పేర్కొన్నారు
ఇంటర్మీడియట్ బోర్డు రద్దు పై ఆకునూరి మురళి నివేదికను అసెంబ్లీ లో గానీ మండలి లో ఎందుకు పెట్టలేదు ?
ఇంటర్ బోర్డు రద్దు ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబ వ్యవహారమా ?రాష్ట్రం రేవంత్ తాత జాగీరా ?ప్రైవేటు ఎస్టేటా ?
.మోడీ తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని సోనియా వ్యతిరేకిస్తుంటే రేవంత్ ఎందుకు అమలు చేయాలనుకుంటున్నారు ?
రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్న బీజేపీ కార్యకర్తను అని చెప్పదలుచుకున్నారా ?
ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేయడం తెలంగాణ స్థానికత కు తీవ్ర విఘాతం కలిగిస్తున్నారు
నీళ్ల లాగే విద్య ను కూడా రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాలకు దోచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని నిప్పులు చెరిగారు
తొమ్మిదో తరగతి నుంచి నాలుగేళ్లు వరసగా ఎక్కడ చదివితే అక్కడ విద్యార్థులు స్థానికులవుతారు అని నీట్ లాంటి ఎంట్రన్స్ నిబంధనలు చెబుతున్నాయి అని
తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ఇంటర్ బోర్డు రద్దు వ్యతిరేకం
పాలసి మార్చినపుడు న్యాయనిపుణుల సలహా తీసుకోవాలనే సోయి రేవంత్ కు లేదా ?
.ఇంటర్ బోర్డు రద్దు పై వెంటనే అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు
విద్యార్థి సంఘాలతో వెంటనే ప్రభుత్వం సంప్రదింపులు జరపాలి .కార్పొరేట్ విద్యా సంస్థలకే ఇంటర్ బోర్డు రద్దు మేలు చేస్తుంది
రేవంత్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్నారు అని ఆరోపించారు
ఇంటర్ బోర్డు పై నిర్ణయాన్ని తొందరపడి అమలు చేస్తే బీ ఆర్ ఎస్ తీవ్రంగా ప్రతిఘటిస్తుందన్నారు
విద్యా శాఖను నిర్వహించడం కేవలం తాను మాత్రమే నిర్వహించగలను వేరే వారి వల్ల కాదు అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ఇన్ని తప్పుడు నిర్ణయాలు ఎందుకు తీసుకుంటున్నారు అని అన్నారు తొక్కుతా ,తోముతా అని రేవంత్ రెడ్డి అనడం కాదు ..వాటితో విద్యాశాఖ లో సత్ఫలితాలు రావు అని
.పూర్తి సమయాన్ని కేటాయించే విద్యాశాఖ మంత్రి తెలంగాణ కు కావాలి అని డిమాండ్ చేశారు
కోదండరాం ఇంటర్ బోర్డు రద్దును సమర్దిస్తే ఆయన రేవంత్ కు బానిసత్వం చేస్తున్నట్టే లెక్క
.ఆకునూరి మురళి రిపోర్టు ను చట్టసభల్లో ప్రవేశ పెట్టక పోవడాన్ని కోదండరాం ఎలా సమర్థిస్తారు ? అని అన్నారు

డ్రగ్ రహిత సమాజమే 'వికసిత భారత్'కు పునాది

2029 నాటికి డ్రగ్స్ రహిత దేశమే లక్ష్యం
'ప్రవాస్ మిలాన్ - నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు

హైదరాబాద్ నవంబర్ 22 జన తెలంగాణ

సికింద్రాబాద్ ూఎ×ు మహబూబ్ కాలేజ్ ప్రాంగణంలోని ఆడిటోరియంలో జరిగిన 'నషా ముక్త్ భారత్' (వాక్ ఫర్ డ్రగ్స్) ప్రవాస్ మిలాన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు
ఈ సదస్సులో వివిధ సామాజిక, కుల సంఘాలు, విభిన్న సమాజాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ఆరోగ్యకరమైన, వ్యసన రహిత యువతరం ద్వారానే 2047 నాటికి 'వికసిత భారత్' కల సాకారమవుతుందని స్పష్టం చేశారు.
భిన్న భాషలు, సంప్రదాయాలకు నిలయమైన హైదరాబాద్ నగరంలో కుటుంబాలను సురక్షితంగా కాపాడుకోవడం, యువత బంగారు భవిష్యత్తును నిలబెట్టడం అనే ఒకే ఒక్క లక్ష్యంతో వివిధ సమాజాల ప్రజలందరూ ఒక్కటవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు.
డ్రగ్స్‌పై సాగుతున్న ఈ యుద్ధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలను చైతన్యవంతం చేస్తూ యువత పక్కదారి పట్టకుండా బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.
?ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో



ప్రారంభమైన 'నషా ముక్త్ భారత్ అభియాన్' నేడు కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ఒక మహా ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందిందని తెలిపారు.
కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారి నేతృత్వంలో మాదకద్రవ్యాల అక్రమ వ్యాపారంపై ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' విధానాన్ని కఠినంగా అమలు చేస్తోందని, 31 డిసెంబర్ 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యంగా దర్యాప్తు సంస్థలు పనిచేస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా విద్య, ఐటీ, ఇన్నోవేషన్ కేంద్రమైన హైదరాబాద్‌లో తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో, 'ఈగిల్ ఫోర్స్' (జూూ+ూజు ఖీశీతీఎవ) చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు.
?అయితే, ప్రభుత్వం చట్టాలు చేసి సరఫరాను అడ్డుకోగలదు కానీ, యువతను మత్తు బారిన పడకుండా కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. ఒక బిడ్డ



తప్పుదారి పడితే ఆ కుటుంబం మొత్తం చిన్నాభిన్నమవుతుందని, అందుకే ఈ పోరాటం ఇంటి నుండే ప్రారంభం కావాలని సూచించారు.
తల్లిదండ్రులు పిల్లలతో మనసు విప్పి మాట్లాడాలని, ఉపాధ్యాయులు సరైన మార్గనిర్దేశం చేయాలని అన్నారు. అదే సమయంలో డ్రగ్స్ వ్యాపారం చేసే నేరస్థులకు, వ్యసనానికి బలైన బాధితులకు మధ్య తేడాను గుర్తించి, బాధితులకు సరైన చికిత్సతో పాటు కుటుంబ ప్రేమ, సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.
?మత్తు అనేది యువత ఆత్మవిశ్వాసాన్ని, సామర్థ్యాన్ని దెబ్బతీసి లక్ష్యాలకు దూరం చేస్తుందని, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం దేశం పట్ల యువతకున్న బాధ్యత అని ఉద్బోధించారు.
ఈ ప్రయాణం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, ఇళ్లు, కాలనీలు, నగరాలను డ్రగ్స్ నుండి విముక్తి చేసే ఒక మహోన్నత సంకల్పమని పేర్కొన్నారు.
ప్రవాస్ మిలాన్‌లో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు ఈ సందేశాన్ని కనీసం పది మందికి చేరవేయాలని కోరుతూ, 'మాదకద్రవ్యాలకు నో చెప్పండి.. జీవితానికి యెస్ చెప్పండి' అనే నినాదంతో వ్యసన రహిత హైదరాబాద్, తెలంగాణ మరియు భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

419 గ్రాముల గంజాయి పట్టివేత..

హైదరాబాదు నవంబర్ 22 జన తెలంగాణ



కాప్రా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని జై భవాని టిఫిన్ సెంటర్ అనసూయ సూపర్ మార్కెట్ హెచ్ బి కాలనీ రోడ్ మౌలాలి ప్రాంతంలో గంజాయి అమ్మకాలు జరుపుతున్న ఒక వ్యక్తిని ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం బి సీఐ గణపతి రెడ్డి సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు.
ఈ తనిఖీల్లో వరాల మహేందర్ (37) అనే వ్యక్తి వద్ద 419 గ్రాముల గంజాయిని ఒక టూ వీలర్ను స్వాధీనం చేసుకున్నారు.
నిందితున్ని గంజాయిని బైకును కాప్రా ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ గణపతి రెడ్డి తెలిపారు.

560 గ్రాముల గంజాయి పట్టివేత..



హైదరాబాదు నవంబర్ 22 జన తెలంగాణ

బంజారాహిల్స్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గవర్నమెంట్ హై స్కూల్ యూసీఫ్ గూడ పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం మేరకు స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ూా టీం సీఐ రమేష్ తో పాటు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.
ఈ తనిఖీల్లో సయ్యద్ షాదాబ్ (20) అనే వ్యక్తి వద్ద 560 గ్రాముల గంజాయిని, యాక్టివాను స్వాధీనం చేసుకొని బంజారాహిల్స్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ రమేష్ తెలిపారు.

తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి



టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ నవంబర్ 22 జనతెలంగాణ

తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారుతొలిసారిగా గాంధీ భవన్‌కు విచ్చేసిన నూతన ఏఐసీసీ ఇన్‌చార్జి బి. సందీప్‌కు ఘన స్వాగతం పలికారు పార్టీ బలోపేతానికి ఏడాది పాటు కృషి చేసిన మీనాక్షి నటరాజన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు
విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సందీప్ కుమార్
యువజన కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు నిర్వహించిన సందీప్ అని
ఏఐసీసీ కార్యదర్శిగా పనిచేసిన అనుభవం
నిజాయితీ, నిబద్ధతతో పార్టీ కోసం పనిచేసిన నాయకుడు అని తెలిపారు
తెలంగాణలో పార్టీ, ప్రభుత్వ సమన్వయ బాధ్యతలను సందీప్‌కు అప్పగించిన అధిష్ఠానం
కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఉద్యమం
సర్ పై తెలంగాణలోనూ పలు కార్యక్రమాలు చేపట్టాం అని పేర్కొన్నారు కేంద్ర విధానాల వల్ల తెలంగాణకు ఎక్కువ నష్టం జరుగుతోందిరాజ్యాంగ పరిరక్షణ పేరుతో ఈ నెల 26న అంబేద్కర్ విగ్రహం నుంచి నెహ్రూ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి అని అన్నారు

గాంధీ భవన్‌లో 'ఇందిరమ్మ సూక్తులు' తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సోనియా గాంధీ ముందుమాటతో వెలువడిన 'ఇందిరమ్మ సూక్తులు' పుస్తకాన్ని తెలుగులో ప్రచురింపజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాదు నవంబర్ 22 జన తెలంగాణ



హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఈరోజు కాంగ్రెస్ అగ్రనాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ముందుమాట రాసిన 'ఇందిరమ్మ సూక్తులు' తెలుగు పుస్తకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పుస్తకాన్ని తెలుగులో ప్రచురింపజేయగా, ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బి.ఎం. సందీప్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , ఇతర పీఏసీ సభ్యులు పాల్గొన్నారు.ఇంగ్లిష్ లో వచ్చిన ఇందిరా గాంధీ సెలెక్టెడ్ సేయింగ్స్ ని తెలుగులో ఇందిరమ్మ సూక్తులు పేరుతో డా. పొన్నం రవిచంద్ర, డా. మామిడి హరికృష్ణ, శ్రీ లక్ష్మి అనువదించగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెలువరించారు. తొలుత ఈ పుస్తకాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కన్నడ భాషలో వెలువరించారు.తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా యువతకు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆలోచనలు, సందేశాలు, సూక్తులను చేరువ చేయాలనే ఉద్దేశంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పుస్తకాన్ని తెలుగులో ప్రచురింపజేశారు.ఇందిరా గాంధీ ఆలోచనలు, ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని భావితరాలకు పరిచయం చేసే దిశగా 'ఇందిరమ్మ సూక్తులు' పుస్తకం ఒక మంచి ప్రయత్నంగా నిలవనుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ పుస్తకానికి శ్రీమతి సోనియా గాంధీ రాసిన ముందుమాట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సర్ ను అడ్డుకునే వాళ్లంతా దేశ ద్రోహులే

విదేశీ అక్రమ చొరబాటుదారులకు ఓట్లు కావాలని కోరుకునే వాళ్లంతా మూర్ఖులే
ఈ దేశ ప్రధాని, ముఖ్యమంత్రులు ఎవరు ఉండాలనేది నిర్ణయించే అధికారం భారతీయులదే
బీజేపీ అంటే సీఎం రేవంత్ రెడ్డికి భయం
కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై బీజేపీని అడ్డుకోవాలని చూస్తున్నాయి
బీజేపీని తట్టుకునే దమ్ము కాంగ్రెస్ కు లేనేలేదు
ఈసారి తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తథ్యం
సిక్కులు దేశ భక్తులు
స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్ర చిరస్మరణీయం
ఇంటికో సభ్యుడిని సైనికుడిగా పంపిన చరిత్ర వారి సొంతం
సిక్కు సమాజాన్ని రాష్ట్ర పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారు
ఇల్లు, ఉపాధి లేక పిల్లలను కూడా చదివించుకోలేని దుస్థితిలో ఉన్నారు
బీజేపీ అధికారంలోకి వస్తే సిక్కు సమాజాన్ని అన్ని ఆదుకుంటాం
నేడు మధ్యాహ్నం నితిన్ నబిన్ కరీంనగర్ వస్తున్నారు
దేశవ్యాప్తంగా చరిత్ర సృష్టించేలా "మహా పాదయాత్ర" నిర్వహిస్తాం
కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్

క రీంనగర్ నవంబర్ 22 జన తెలంగాణ

గురుద్వార్ వద్ద ఎంపీ లాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి
బండి సంజయ్ కుమార్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను అడ్డుకునే వాళ్లంతా దేశ ద్రోహులేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. విదేశీ అక్రమ చొరబాటుదారులకు ఓట్లు కావాలని కోరుకునే వాళ్లు సైతం నా దృష్టిలో మూర్ఖులేనని మండిపడ్డారు. ఈ దేశ పౌరులకు మాత్రమే ఈ దేశ ప్రధాని, ముఖ్యమంత్రి మొదలు ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులుగా ఎవరు ఉండాలనేది నిర్ణయించే అధికారం ఉందన్నారు.

కాంగ్రెస్ బీజేపీ పోటీయే కాదని, బీఆర్ఎస్ తోనే పోటీ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా స్పందించారు "బీజేపీ అంటే సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నడు. బీజేపీని తట్టుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు. ఇంకా చెప్పాలంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఆ రెండు పార్టీలకు బీజేపీ అంటే భయం. బీజేపీని అడ్డుకోవాలని రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయి. అసలు కాంగ్రెస్ పార్టీకి బీజేపీని తట్టుకునే శక్తి కూడా లేదు"అని అన్నారు. ఈరోజు కరీంనగర్ లోని గురుద్వార్ లో ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించిన 11 కేవీ సోలార్ ప్యానెల్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ

ఇప్పటి వరకు గురుద్వార్ కు ప్రతినెల రూ.25 వేల రూపాయల కరెంట్ బిల్ వచ్చేది. ఇంత అమౌంట్ చెల్లించడం ఇబ్బంది గా ఉందని గురుద్వార్ ప్రముఖులు చెప్పడంతో ఎంపీ లాడ్స్ నిధులతో సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేశాం. గతంలోనూ అనేక విధాలుగా సాయం చేశాను. గురుద్వార్ కు సాయం చేయడమంటే సేవ చేయడం. అది నా అదృష్టం.

సిక్ కమ్యూనిటీ సోదరులు చాలా కష్టజీవులు. దైవ భక్తి ఎక్కువ. గురునానక్, గురుగోవింద్ సింగ్ సాహెబ్ బాటలో



నడుస్తూ సమాజానికి తమ వంతు సాయం చేయాలనుకునే తత్వం కలిగిన వాళ్లు. అందుకే వాళ్లు ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగిస్తుంటారు. అటక్ నుండి కటక్ వరకు, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకే కాదు, ఆసియా నుండి ఆఫ్రికా ఖండం వరకు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా సిక్కులు కన్పిస్తారు. అని

గురునానక్ ప్రపంచానికి అందించిన మూడు గొప్ప సూత్రాలను ఆచరిస్తున్న వ్యక్తులు సిక్కు మతస్తులు... అందులో భాగంగా 1.కీరత్ కరో -- నిజాయితీగా కష్టపడి పనిచేయండి. 2.నామ్ జపో -- భగవంతుడిని స్మరించండి. 3.వండ్ చకో -- సంపాదించిన దానిని ఇతరులతో పంచుకోండి..... ఈ 3 సూత్రాలు ప్రతి మనిషి జీవితంలో ఆచరిస్తే సమాజంలో ఆకలి ఉండదు.. అసమానత ఉండదు.. విద్వేషాలకు చోటుండదు. అనే సూత్రాలను పాటిస్తున్నారు. వీరందరికీ ఎల్లుండి జరగబోయే గురునానక్ జయంతి శుభాకాంక్షలు.

దేశం కోసం సిక్కుల త్యాగాలు అసమాన్యం. వారి త్యాగాలను దేశం ఎన్నటికీ మర్చిపోకూడదు. సిక్కుల చరిత్రను చదివితే ధైర్యం కనిపిస్తుంది.. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటే దేశభక్తి కనిపిస్తుంది.. వారి సేవలను చూస్తే మానవత్వం కనిపిస్తుంది. అని తెలిపారు

సిక్కు సమాజమంటే నాకు ప్రత్యేక అభిమానం. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో సిక్కుల పాత్ర చిరస్మరణీయం. అంతేకాదు దేశ సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సిక్కు సైనికుల సేవలు వెలకట్టలేనివి. పంజాబ్ లో మొన్నటి వరకు ప్రతి సిక్కు కుటుంబంలో ఇద్దరు పిల్లలుంటే, ఒకరిని దేశానికి, ఇంకొకరిని కుటుంబ బాధ్యతలు అప్పగించే వాళ్లు. అంటే ఇద్దరిలో ఒకరు కచ్చితంగా దేశ సైనికుడిగా సేవలందించేలా ట్రైన్ చేసే వాళ్లు. దీనినిబట్టే అర్థం చేసుకోవాలి. దేశమంటే సిక్ కమ్యూనిటీకి ఎంతటి భక్తి, ప్రేమ ఉందో...

అంత గొప్ప సిక్కు సమాజాన్ని ఆదుకున్న పాలకులు ఇంతవరకు లేకపోవడం బాధాకరం. తెలంగాణ సిక్కు ప్రజలు కనీసం ఇల్లు లేక, ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతూ పిల్లలను కూడా చదివించుకోలేని దుస్థితిలో ఉన్నారు. వీళ్లను ఆదుకోవాల్సిన అవసరం పాలకులపై ఉందనీ గుర్తు చేశారు

దీంతోపాటు నేడు మధ్యాహ్నం 12 గంటలకు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ కరీంనగర్ వస్తున్నారు. సర్ విషయంలో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలపట్ల విభేధాలు సృష్టిస్తోంది. దీనిని తిప్పికొట్టేందుకు ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు బీజేపీ జాతీయ పార్టీ దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్ల మహా పాదయాత్ర పేరిట ర్యాలీలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్ లో మహా పాదయాత్ర చేయాలని నిర్ణయించింది. ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన మహాపాదయాత్రకు అమిత్ షా హాజరయ్యారు. రేపు కరీంనగర్ లో జరగబోయే మహాపాదయాత్ర చరిత్ర సృష్టించబోతోంది. భారీ ఎత్తున కనీవినీ ఎరగని రీతిలో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అన్ని సంఘాలు వచ్చి సర్ కు మద్దతుగా మహాపాదయాత్రకు హాజరై నితిన్ నబిన్ తో నడవాలని కోరుతున్నా అని

18 ఏళ్లు నిండిన వాళ్లకు ఓటు హక్కు కల్పించడమే సర్ ఉద్దేశం

రెండు ఓట్లుంటే ఒక ఓటును తొలగించడమే సర్ లక్ష్యం

మరణించిన వారి ఓట్లను ఓటర్ జాబితా నుండి తొలగించడమే సర్ లక్ష్యం

విదేశాల నుండి అక్రమంగా చొరబడి ఓటు హక్కు పొందిన వాళ్లను ఓటర్ జాబితా నుండి తొలగించడమే సర్ లక్ష్యం.

దొంగ ఓట్లను ఏరిపారేసి అర్హులైన భారతీయులందరికీ ఓటు హక్కు కల్పించడమే సర్ ఉద్దేశం అన్నారు

ఇంత మంచి ఉద్దేశంతో చేపడుతున్న సర్ కు మద్దతుగా నితిన్ నబిన్ చేపడుతున్న మహాపాదయాత్రకు భారీగా తరలివచ్చి సంఘీభావం తెలపాలని కోరుతున్నా. ఈ యాత్రలో నితిన్ నబిన్ తోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, రాష్ట్ర ఇంఛార్జీ సునీల్ బన్సల్, సహా ఇంఛార్జీలు అభయ్ పాటిల్, రేఖా శర్మ తదితరులు హాజరవుతారు.

కరీంనగర్ గాంధీ బొమ్మ నుండి వైశ్యా భవన్, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, శాస్త్రీ రోడ్ మీదుగా కమాన్ చౌరస్తా వరకు సాగుతుంది. అని పేర్కొన్నారు

సర్ ను అడ్డుకునే వాళ్లంతా దేశ ద్రోహులే. వేరే దేశస్తులకు ఓట్లు కావాలని కోరుకునే వాళ్లంతా మూర్ఖులే. ఈ దేశ పౌరులు మాత్రమే ఈ దేశ ప్రధాని, ముఖ్యమంత్రి ఎవరు ఉండాలనేది నిర్ణయించారు. సర్పంచ్ మొదలు ఎమ్మెల్యే, ఎంపీ వరకు ఎన్నుకునే అధికారం భారతీయులకు మాత్రమే ఉంది.

బీజేపీ అంటే సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నడు. బీజేపీని తట్టుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు. ఇంకా చెప్పాలంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఆ రెండు పార్టీలకు బీజేపీ అంటే భయం. బీజేపీని అడ్డుకోవాలని రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయి. అసలు కాంగ్రెస్ పార్టీకి బీజేపీని తట్టుకునే శక్తి కూడా లేదు. తెలంగాణలో నిధులు రావాలంటే, అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని ప్రజలు గుర్తించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యం. డబుల్ ఇంజిన్ సర్కార్ ఖాయం. అని జోస్యం చెప్పారు

దురదృష్టం ఏమిటంటే... అంత గొప్ప సిక్ కమ్యూనిటీని దెబ్బకొట్టేందుకు పాకిస్తాన్ అనేక కుట్రలు చేసింది. అని తెలిపారు దొడ్డిదారి ద్వారా పంజాబ్ లోకి డ్రగ్స్ ను పంపి అమాయక సిక్ యువతను ఆ మత్తులో ముంచి సిక్ కమ్యూనిటీకి తీరని ద్రోహం చేస్తోంది. ఈ దేశానికి తీరని నష్టం కలిగిస్తోంది. ఎందుకంటే ఈ దేశాన్ని కాపాడే సైనికుల్లో అగ్రస్థానంలో ఉన్న కమ్యూనిటీ సిక్ కమ్యూనిటీ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ కమ్యూనిటీని దెబ్బతీస్తే ఈ దేశాన్ని బలహీనపర్చడం, టెర్రరిజాన్ని వ్యాప్తి చేయడం తేలిక అనే భావనతో పాకిస్తాన్ ఈ కుట్రలు చేస్తోంది. కాబట్టి సిక్ సోదరులందరూ చైతన్యం కావాలి. పాకిస్తాన్ కుట్రలను తిప్పికొట్టాలి. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ డ్రగ్స్ ను అంతమొందించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా 'నషా ముక్త్ భారత్' పేరుతో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని, డ్రగ్స్ బారిన జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతను సన్మార్గంలో నడిపించేందుకు అందరూ పాటుపడాలని కోరుతున్నా. అని అన్నారు

డ్రగ్స్ రహిత భారత్ కోసం చేతులు కలిపిన 'బాహుబలి'



'నషా ముక్త్ భారత్' ఉద్యమానికి రెబల్ స్టార్ ప్రభాస్‌కు కిషన్ రెడ్డి ఆహ్వానం
కేంద్ర మంత్రితో కలిసి యాత్ర టీ షర్ట్ లను ఆవిష్కరించిన ప్రభాస్

హైదరాబాద్: నవంబర్ 22 జన తెలంగాణ

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్' మహా ఉద్యమానికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మద్దతు కోరుతూ కేంద్ర ఓడ్లు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

"డ్రగ్స్ రహిత భారత్ కోసం మనమందరం గొంతు విప్పుదాం" అనే నినాదంతో నిర్వహిస్తున్న "హైదరాబాద్ వాక్స్ – నషా ముక్త్ భారత్" కార్యక్రమానికి రావాల్సిందిగా ప్రభాస్‌ను కేంద్ర మంత్రి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

?యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడంలో సినీ తారల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

కోట్లాది మంది అభిమానులను, ముఖ్యంగా యువతను ప్రభావితం చేయగల శక్తి ప్రభాస్‌కు ఉందని, ఆయన పిలుపు ఇస్తే యువతలో గొప్ప చైతన్యం వస్తుందని మంత్రి ఆకాంక్షించారు. కేవలం ప్రభుత్వాల చర్యలతోనే కాకుండా, సమాజంలోని ప్రముఖులు, ప్రజలందరి సమష్టి భాగస్వామ్యంతోనే 'డ్రగ్స్ రహిత భారత్' సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

దేశ భవిష్యత్తు కోసం, ఆరోగ్యకరమైన సమాజం కోసం జరుగుతున్న ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకోవడానికి ప్రభాస్ సానుకూలంగా స్పందించారు.

ఆదివారం.. కృష్ణకాంత్ పార్కులో.. మార్నింగ్.. వాకింగ్.. టాకింగ్..!

-- వాకర్స్ తో హైడ్రా కమిషనర్ మాటామంతీ

హైదరాబాద్, నవంబర్ 22: జన తెలంగాణ



కృష్ణకాంత్ పార్కులో ఆదివారం ఉదయం హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు మార్నింగ్ వాకింగ్ చేశారు. అక్కడి వాకర్స్ తో మాట్లాడారు. కృష్ణకాంత్ పార్కులో 3 ఎకరాలకు పరిమితమై మురికి కూపంగా మారిన చెరువును 12 ఎకరాలకు విస్తరిస్తూ పునరుద్ధరిస్తున్న అంశంపై చర్చించారు. ఈ చెరువులోకి వరదనీరు నేరుగా చేరేలా ఇన్లెట్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. భారీ వర్షం పడినప్పుడు జూబ్లీహిల్స్, వెంకటగిరి నుంచి పెద్ద మొత్తంలో వచ్చే వరద నీరు కృష్ణానగర్, యూసుఫ్గూడ మధురానగర్ శ్రీనివాస్ నగర్ అమీర్పేట, మైత్రి వనం పరిసరాలను ముంచెత్తకుండా కృష్ణకాంత్ పార్కు చెరువుకు చేరేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చెరువు లోతును పెంచి వరద నీరు నిలిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెరువు అభివృద్ధికి సూచనలు వారి నుంచి స్వీకరించారు.

లి పార్కులో సమస్యలపై ఫిర్యాదు..

ఈ సందర్భంగా కృష్ణకాంత్ పార్కులో వాకర్స్ తో పాటు సందర్శకులు ఎదుర్కొంటున్న సమస్యలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారికి అక్కడి వారు ఏకరువు పెట్టారు. పార్కు సౌత్ వైపు చెత్త డంపింగ్ యార్డు ఉంది.. అటువైపు ప్రహరీ లేకపోవడంతో దుర్వాసనతో పాటు చెత్తాచెదారం పార్కులోకి చేరుతోందన్నారు. జిమ్ ఎక్విప్మెంట్ పాడయ్యిందని.. వాటిని సరి చేయడమే కాకుండా మరిన్ని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఇటీవల తమ్మిడికుంట లో హైడ్రా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ఎంతో బాగుందని.. చెరువు అభివృద్ధిలో భాగంగా ఇక్కడ కూడా అలాగే సమకూర్చాలని కోరారు. చెరువుతో పాటు పార్కు అభివృద్ధి జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో హైడ్రా పునరుద్ధరించి చెరువులు ఎంతో బాగున్నాయని.. చెరువు వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని రుజువు చేస్తున్నాయని వాళ్లు అభినందించారు. దాదాపు గంట పాటు సాగిన మార్నింగ్ వాకింగ్ ప్రకృతి పరిరక్షణకు విలువైన సూచనలకు మార్గంగా మారింది.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

నిండు జీవితానికి రెండు చుక్కలు.
జిల్లాలో 94.18 శాతం పల్స్ పోలియో.
జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం
పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి.
జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

హైదరాబాద్ నవంబర్ 22 జన తెలంగాణ

జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు.

ఆదివారం ఆసిఫ్ నగర్ చింతల్ బస్తీ యు పి హెచ్ సి నందు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శ్రీనివాస్ తో కలిసి కలెక్టర్ ప్రారంభించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.

అనంతరం నాంపల్లి రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సందర్శించి ప్రయాణికుల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు పిల్లలకు క్రమం తప్పకుండా పల్స్ పోలియో చుక్కలను తప్పక వేయించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా వ్యాప్తంగా 5.22 లక్షల మంది చిన్నారులకు ఉన్నారని తెలిపారు.

జిల్లాలో 2,626 పోలియో కేంద్రాలు, 38 ట్రాన్సిట్ పాయింట్లు, 91 మొబైల్ బృందాల ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ రోజు నిర్వహించిన సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ డే (ఎస్ఐఎన్) పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో 94.18 శాతం జరిగినట్లు ఆమె తెలిపారు. అలాగే ఈ రోజున 511641 మంది చిన్నారులకు పల్స్ పోలియో వ్యాక్సినేషన్ అందించడం జరిగిందని అన్నారు.

అలాగే ఈ రోజు బూత్‌లకు రాని చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఇంటింటి పర్యటన ద్వారా ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

అలాగే జిల్లాలో 0--5 సంవత్సరాల వయస్సు గల 5,22,814 మంది చిన్నారులకు, నవజాత శిశువులతో సహా, ఓరల్ పోలియో వ్యాక్సిన్ (ఓపీవీ) చుక్కలు తప్పక వేయడం జరుగుతుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 9,26,153 ఇళ్లను వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తల బృందాలు సందర్శించడం జరుగుతుందని చిన్నారుల తల్లిదండ్రులు సహకరించి పోలియో చుక్కలు తప్పక వేయించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లావ్యాప్తంగా మొత్తం 2,626 పోలియో బూత్‌లు, 38 ట్రాన్సిట్ పాయింట్లు, 91 మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అలాగే ప్రత్యేకంగా గుర్తించిన 205 హైరిస్క్ ప్రాంతాల్లో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

నిర్మాణ ప్రదేశాలు, సంచార జాతుల నివాస ప్రాంతాలు, తాత్కాలిక నివాసాలు, మార్కెట్లు, భిక్షాటన చేసే వారి ఆవాసాలు, దేవాలయాలు, చర్చిలు, గురుద్వారాలు, మసీదులు, వివాహ మండపాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలతో పాటు లుంబినీ పార్క్, ఎన్టీఆర్ గార్డెన్స్, నెహ్రూ జూలాజికల్ పార్క్ వంటి ప్రాంతాల్లోని చిన్నారులకు పోలియో చుక్కలు అందించేందుకు 91 మొబైల్ బృందాలను నియమించి చిన్నారులకు పోలియో చుక్కలను వేయడం జరిగిందని తెలిపారు.

అలాగే రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మెట్రో రైల్వే స్టేషన్లలో 38 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేసి, నవంబర్ 21 అర్ధరాత్రి నుంచి నవంబర్ 24 అర్ధరాత్రి వరకు నిరంతరాయంగా పోలియో చుక్కలు వేయనున్నట్లు వివరించారు.

ప్రయాణాల్లో ఉన్న చిన్నారులకు కూడా టీకా అందేలా ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, డి ఐ ఓ డాక్టర్ శ్రీధర్, పీహెచ్సీ డాక్టర్ శ్రీకాంత్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

పోలియో రహిత సమాజం కోసం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలిలి

సంగారెడ్డి, నవంబర్ 22:-జన తెలంగాణ



చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు, పోలియో వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.

ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ పీహెచ్సీ, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో శిబిరాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలియో వ్యాధి నుంచి చిన్నారులను రక్షించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలియో నివారణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సహకరించాలని అన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు భరోసా కల్పించవచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత, డీఎంఎంహెచ్ఓ డాక్టర్ లలిత దేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ జై రామ్ నాయక్, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయాన్ని తక్షణమే నిలిపివేసి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి.

ఇంటర్మీడియట్‌ను రద్దు చేసి 9 నుండి 12వ తరగతి వరకు ఒకే బడిగా మారిస్తే తెలంగాణ విద్యార్థుల స్థానికత (డొమిసైల్) హక్కులకు శాశ్వత మరణశాసనం రాసినట్లేనన్న దాసోజు శ్రవణ్!

స్మృతి ఇరానీ విద్యార్హతలను ప్రశ్నించిన రాహుల్ గాంధీ.. విద్యావ్యవస్థను దెబ్బతీస్తున్న రేవంత్ రెడ్డిని విద్యాశాఖ మంత్రిగా ఎలా కొనసాగిస్తారని దాసోజు శ్రవణ్ ప్రశ్న!

కొఠారి కమిషన్ సిఫార్సులతో పీవీ నరసింహారావు ప్రజాస్వామికంగా తెచ్చిన ఇంటర్ వ్యవస్థను.. నాడు ఎన్టీఆర్ వృత్తి విద్యా కోర్సులతో బలోపేతం చేస్తే, నేడు రేవంత్ రెడ్డి ఒక్క సమీక్షతో కూల్చేస్తారా?

ఆకునూరి మురళి కమిషన్ నివేదికను అసెంబ్లీలో ఎందుకు పెట్టడం లేదు? ప్రజాస్వామ్య పాఠాలు చెప్పే ప్రొఫెసర్ కోదండరాం ఎందుకు మౌనంగా ఉన్నారు?

గురుకుల విద్యార్థుల మంచాల పేరుతో రూ. 100 కోట్ల బంకర్ బెడ్స్ స్కామ్.. అన్నం, పప్పు, యూనిఫారాల టెండర్లలో రూ. 5,000 కోట్ల దోపిడీ!

హైదరాబాద్, నవంబర్ 22: జన తెలంగాణ

ఎలాంటి ప్రజాస్వామిక చర్చలు, విద్యావేత్తల సంప్రదింపులు, మంత్రివర్గ తీర్మానం లేదా శాసనసభ ఆమోదం లేకుండా, కేవలం ఒక సమీక్షా సమావేశంలో తీసుకున్న ఏకపక్ష ఆదేశంతో 55 ఏళ్ల చరిత్ర కలిగిన తెలంగాణ ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ఇంటర్మీడియట్ రద్దు నిర్ణయం ద్వారా తెలంగాణ విద్యార్థుల స్థానికత (డొమిసైల్) హక్కులకు, భవిష్యత్తుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శాశ్వత మరణశాసనం రాస్తోందని మండిపడ్డారు. ఇదే అంశంపై 13 నవంబర్ 2026న తాను రాసిన మొదటి లేఖకు ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడంతో, లోకల్ హోదాపై పడే చట్టపరమైన పెను ప్రమాదాన్ని ఆధారాలతో సహా వివరిస్తూ ముఖ్యమంత్రికి రాసిన రెండో బహిరంగ లేఖను మీడియా సమక్షంలో విడుదల చేశారు.

కొఠారి కమిషన్ సిఫార్సులతో పీవీ తెచ్చిన వ్యవస్థ -- ఎన్టీఆర్ సంస్కరణలను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి: ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ పుట్టుపూర్వోత్తరాలను, దానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను డాక్టర్ దాసోజు శ్రవణ్ వివరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞానాన్ని ఎండగట్టారు. దేశ విద్యా వ్యవస్థలో ఏకరూపత కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కొఠారి కమిషన్ (1964--66) సిఫార్సుల మేరకు 10+2+3 విద్యా విధానాన్ని అమలు చేసేందుకు నాటి విద్యాశాఖ మంత్రి పీవీ నరసింహారావు ఎంతో దూరదృష్టితో వ్యవహరించారని గుర్తు చేశారు. పీవీ నరసింహారావు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా, 1968 జూలై 8, 9 తేదీల్లో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, ప్రముఖ విద్యావేత్తలు, మేధావులతో విస్తృత స్థాయి సదస్సు నిర్వహించి, అందరి అభిప్రాయాలను సేకరించిన తర్వాతే 1969-70 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ వ్యవస్థను ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం 1971లో ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ విద్యా చట్టాన్ని రూపొందించి, దీనికి రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన రక్షణ కల్పించారని చెప్పారు. తదనంతరం ఎన్టీ రామారావు (ఎన్టీఆర్) ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇంటర్మీడియట్ స్థాయిలోనే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వృత్తి విద్యా కోర్సులను (ఎశీఎఖీఅశీఅఖశ్రీ జశీబతీంవం) ప్రవేశపెట్టి ఇంటర్ బోర్డును మరింత బలోపేతం చేశారని, ఆ తర్వాత ప్రభుత్వాలు కూడా ఇంటర్మీడియట్‌ను బలోపేతం చేశాయే తప్ప ఏనాడూ రద్దు చేసే సాహసం చేయలేదని శ్రవణ్ స్పష్టం చేశారు. కొఠారి కమిషన్ ఆలోచనలు, పీవీ నరసింహారావు మేధస్సు, ఎన్టీఆర్ వంటి నాయకుల కృషితో ఐదు దశాబ్దాలుగా నిర్మితమైన ఈ వ్యవస్థను---ఎలాంటి అధ్యయనం లేకుండా కేవలం ఒక సమీక్షా సమావేశంలో తుగ్లక్ తరహా ఆదేశాలతో రద్దు చేయాలని చూడటం తెలంగాణ విద్యా రంగానికి తీరని ద్రోహమని మండిపడ్డారు.

తెలంగాణ 'లోకల్ హోదా'కు శాశ్వత మరణశాసనం ఇతర రాష్ట్రాల విద్యార్థులకు దొడ్డిదారిలి.

ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి 9 నుండి 12వ తరగతి వరకు ఒకే "సీనియర్ సెకండరీ స్కూల్"గా మారిస్తే తెలంగాణ విద్యార్థుల 85 శాతం మెడికల్, ఇంజనీరింగ్ సీట్లు పరాయి పరం అవుతాయని డాక్టర్ దాసోజు శ్రవణ్ ఆధారాలతో సహా వివరించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(ణ), రాష్ట్రపతి ఉత్తర్వులు (1974), ఏపీ పునర్విభజన చట్టం సెక్షన్ 95, జీవో ఎంఎస్ నం. 33 (19 జూలై 2024) మరియు జీవో ఎంఎస్ నం. 15 (27 ఫిబ్రవరి 2025) ప్రకారం తెలంగాణలో 85 శాతం లోకల్ సీట్లకు అర్హత సాధించాలంటే ప్రవేశ పరీక్ష (ఏజఱుఱు/జూఱాజఱుఱు) రాసే నాటికి ముందు వరుసగా నాలుగేళ్లు (9, 10, 11, 12 తరగతులు) తెలంగాణలోనే చదివి ఉండాలి. ఈ నాలుగేళ్ల నిబంధనను కాపాడుకోవడానికి 1 సెప్టెంబర్ 2025న సుప్రీంకోర్టులో సైతం రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించింది. ప్రస్తుతం 9, 10 తరగతులు స్కూల్ బోర్డు (ఘూజ) పరిధిలో, 11, 12



తరగతులు ఇంటర్మీడియట్ బోర్డు పరిధిలో వేర్వేరుగా ఉండటం వల్ల, ఆంధ్రప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల విద్యార్థులు 10వ తరగతి వరకు సొంత రాష్ట్రాల్లో చదివి, కేవలం రెండేళ్ల ఇంటర్ కోసం హైదరాబాద్ వస్తున్నారు. రెండేళ్లే ఇక్కడ చదవడం వల్ల వారు 'నాన్-లోకల్' గానే మిగిలిపోయి, మన 85 శాతం సీట్లు తెలంగాణ బిడ్డలకు సురక్షితంగా దక్కుతున్నాయి. కానీ 9 నుండి 12 తరగతులను ఒకే గొడుగు కిందకు తెస్తే, నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ సంస్థలు (మరియు ప్రభుత్వ పెద్దల కుటుంబ సభ్యులు కొత్తగా స్థాపిస్తున్న కార్పొరేట్ స్కూళ్లు) "9 నుండి 12వ తరగతి వరకు నాలుగేళ్ల రెసిడెన్షియల్ ప్యాకేజీ" పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తాయని శ్రవణ్ హెచ్చరించారు. దీనివల్ల ఇతర రాష్ట్రాల విద్యార్థులు 9వ తరగతి నుంచే హైదరాబాద్ హాస్టళ్లలో చేరి, నాలుగేళ్లు పూర్తి చేసుకుని చట్టబద్ధంగా 'తెలంగాణ లోకల్' అయిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 నుండి 15 శాతం నాన్-లోకల్ కోటాను రద్దు చేసి తమ తలుపులు మూసుకుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో 15 స్ఫూర్తికి విరుద్ధంగా వెనుక తలుపు బార్లా తెరిచి ముల్కీ నిబంధనలు, 1969 ఉద్యమం, 1973-74 ఆరు సూత్రాల పథకం, 1985 జీవో 610 మరియు తెలంగాణ అమరుల త్యాగాలను వమ్ము చేస్తోందని విమర్శించారు.

ఆకునూరి మురళి కమిషన్ నివేదిక దాచిపెట్టడంపై నిలదీత ప్రొఫెసర్ కోదండరాం మౌనంపై ప్రశ్నలులి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను స్వయంగా నియమించిన ఆకునూరి మురళి విద్యా కమిషన్ నివేదికను (26 ఫిబ్రవరి 2026న ప్రభుత్వానికి సమర్పించినది) కనీసం అసెంబ్లీలో గానీ, శాసనమండలిలో గానీ పెట్టకుండా తొక్కిపెట్టారని డాక్టర్ దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ఆకునూరి మురళి కమిషన్ నివేదికలో ఏముందో ప్రజలకు చెప్పకుండా, కనీసం అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా తీసుకోకుండా నియంతలా వ్యవహరిస్తూ ఇంటర్ బోర్డును రద్దు చేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల గురించి నిరంతరం పాఠాలు చెప్పే ప్రొఫెసర్ ఎం. కోదండరాం ఈ అంశంపై ఎందుకు మౌనం వహిస్తున్నారని శ్రవణ్ సూటిగా ప్రశ్నించారు. ఆకునూరి మురళి కమిషన్ నివేదికను చట్టసభల్లో పెట్టకపోవడాన్ని, ఎలాంటి చర్చ లేకుండా ఇంటర్ బోర్డును రద్దు చేయడాన్ని ప్రొఫెసర్ కోదండరాం సమర్థిస్తే అది రేవంత్ రెడ్డికి బానిసత్వం చేసినట్లే అవుతుందని, తెలంగాణ విద్యావ్యవస్థకు జరుగుతున్న అన్యాయంపై కోదండరాం తప్పును తప్పు అని ధైర్యంగా చెప్పాలని హితవు పలికారు.

స్మృతి ఇరానీ అర్హతలను ప్రశ్నించిన రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డిని విద్యాశాఖ మంత్రిగా ఎలా కొనసాగిస్తారు?: గతంలో కేంద్రంలో స్మృతి ఇరానీ విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆమె విద్యార్హతలను రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రశ్నించాయని శ్రవణ్ గుర్తు చేశారు. మరి నేడు కనీస అవగాహన లేకుండా, హిట్లర్ తరహాలో ఫత్వాలు జారీ చేస్తూ విద్యావ్యవస్థను దెబ్బతీస్తున్న రేవంత్ రెడ్డిని విద్యాశాఖ మంత్రిగా ఎలా కొనసాగిస్తారని రాహుల్ గాంధీని నిలదీశారు. ఢిల్లీలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ జాతీయ విద్యా విధానం (చీజూ 2020) నియంతృత్వంగా రుద్దుతున్నారని వ్యతిరేకిస్తుంటే, తెలంగాణలో రేవంత్ రెడ్డి బీజేపీ కార్యకర్తలా దాన్ని అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డి విద్యాశాఖ బాధ్యతల నుండి తప్పుకుని, పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాంకో లేదా కాంగ్రెస్ ఇంటలెక్చువల్ సెల్ ప్రెసిడెంట్ శ్యామ్ మోహన్‌ను ఎమ్మెల్సీ చేసి ఆయనకో అప్పగించాలని డిమాండ్ చేశారు.

డ్రాపౌట్ల పేరిట ముఖ్యమంత్రి తప్పుడు లెక్కలు వాస్తవ గణాంకాలు ఇవీలి:10వ తరగతి తర్వాత 40 శాతం మంది విద్యార్థులు (ముఖ్యంగా బాలికలు) డ్రాపౌట్ అవుతున్నారని ముఖ్యమంత్రి చెబుతున్న మాటల్లో నిజం లేదని, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యూడైస్+ (ఖణ×ూజు+) 2024-25 గణాంకాలు ఈ వాదనను పూర్తిగా తప్పుబడుతున్నాయని శ్రవణ్ స్పష్టం చేశారు. యూడైస్+ నివేదిక ప్రకారం తెలంగాణలో 10 నుండి 11వ తరగతికి మారే విద్యార్థుల నిష్పత్తి మొత్తం 72.8 శాతం (జాతీయ సగటు 75.1 శాతం) కాగా, ఇందులో బాలురు 68.4 శాతం (జాతీయ సగటు 72.4 శాతం), బాలికలు 77.4 శాతం (జాతీయ సగటు 77.9 శాతం) ఉన్నారు. అలాగే 8 నుండి 9వ తరగతికి మారే వారి శాతం జాతీయ సగటు 86.6 శాతంతో పోలిస్తే తెలంగాణలో ఏకంగా 98.9 శాతంగా ఉంది. 9, 10 తరగతుల్లో డ్రాపౌట్ రేటు బాలురలో 15.6 శాతం (జాతీయ సగటు 13.3 శాతం), బాలికల్లో కేవలం 10.7 శాతం (జాతీయ సగటు 9.6 శాతం) మాత్రమే ఉంది. అంటే ముఖ్యమంత్రి చెబుతున్నట్లు 40 శాతం కాదు, కేవలం 27 శాతం మంది మాత్రమే 11వ తరగతికి వెళ్లడం లేదని, అందులోనూ బాలికల కంటే బాలురే ఎక్కువగా చదువు మానేస్తున్నారని ఆయన వివరించారు. పైగా 2025-26లో జూనియర్ కళాశాలల ప్రవేశాలు 10.44 లక్షలు దాటాయని, 2026-27లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 11వ తరగతి ప్రవేశాలు 14 శాతం పెరిగి 85,453కు చేరాయని తెలిపారు. అదే బోర్డు, అదే సిలబస్ ఉన్నప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత 50 శాతం కంటే తక్కువగా ఉంటే, ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీల్లో 74 శాతం, టీఎస్ఆర్జేసీలలో 92.5 శాతం ఉత్తీర్ణత వస్తోందని, లోపం బోర్డు నిర్మాణంలో కాకుండా నిధులు, అధ్యాపకుల కొరతలోనే ఉందని స్పష్టం చేశారు. దేశ జనాభాలో 3 శాతం కంటే తక్కువ ఉన్న తెలంగాణ, జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో 24,121 మంది (9.6 శాతం వాటా) అర్హులతో దేశంలోనే మూడో స్థానంలో నిలిచిందని, ఐదు దశాబ్దాలుగా నిర్మించుకున్న ఈ ఐఐటీ, ఎన్ఐటీ వారసత్వాన్ని ఒక్క సమీక్షా సమావేశంతో నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

గురుకుల స్కూళ్లలో రూ. 100 కోట్ల బంకర్ బెడ్స్ స్కామ్ మరియు బడ్జెట్ మోసం ఖాళీల భర్తీలో వైఫల్యంలి: పేద విద్యార్థులు చదువుకునే గురుకుల పాఠశాలలను సైతం ఈ ప్రభుత్వం అవినీతికి అడ్డాగా మార్చిందని దాసోజు శ్రవణ్ తీవ్ర ఆరోపణలు చేశారు. జీవో నం. 17 ద్వారా గురుకుల విద్యార్థుల మంచాల కొనుగోలు పేరుతో రూ. 100 కోట్ల భారీ బంకర్ బెడ్స్ స్కామ్ (దీబఅనెవతీ దీవఽం ూఽఖుఎ) కు పాల్పడ్డారని, విద్యార్థులు తినే అన్నం, ఉప్పు, పప్పు, ధరించే యూనిఫారాలు, బ్లాంకెట్లు మొదలుకొని రూ. 100 కోట్ల బంకర్ బెడ్ల టెండర్ల వరకు అన్నీ నిబంధనలకు విరుద్ధంగా గుజరాత్ సంస్థలకు కట్టబెట్టి మొత్తం రూ. 4,000 నుండి 5,000 కోట్ల భారీ దోపిడీకి తెరలేపారని ధ్వజమెత్తారు.

అలాగే 2023 "అభయ హస్తం" మేనిఫెస్టోలో విద్యకు 15 శాతం బడ్జెట్ ఇస్తామని హామీ ఇచ్చి (ఆకునూరి మురళి విద్యా కమిషన్ 18 శాతం సిఫార్సు చేసినా), 2025-26లో కేవలం 7.58 శాతం (రూ. 23,108 కోట్లు), 2026-27లో 8.23 శాతం (రూ. 26,674 కోట్లు) మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఇంటర్మీడియట్ విద్యకు కేవలం రూ. 114 కోట్లు మాత్రమే విదిలించారని, విశ్వవిద్యాలయాలకు కేటాయించిన రూ. 500 కోట్లలో కేవలం రూ. 5 కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఉస్మానియా యూనివర్సిటీకి ప్రకటించిన రూ. 1,000 కోట్లు జీవోలకే పరిమితమయ్యాయని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో 19,017 ఉపాధ్యాయ పోస్టులు, అన్ని స్థాయిల్లో 3,000కు పైగా వ్యాయామ విద్య పోస్టులు, జూనియర్ కళాశాలల్లో 332 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు గాను 322 (97 శాతం), 60 ప్రిన్సిపాల్ పోస్టులు, 12 రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 74 శాతం ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఒక్క 2025-26లోనే 1,441 పాఠశాలలను మూసివేశారని, మొత్తం 1,969 ప్రభుత్వ పాఠశాలలు తగ్గి 771 ప్రైవేట్ స్కూళ్లు పెరిగాయని, ప్రభుత్వ పాఠశాలలను 27,000 నుండి 4,000కు కుదించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 8,591 కోట్ల నుండి రూ. 12,000 కోట్ల వరకు పేరుకుపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి డాక్టర్ దాసోజు శ్రవణ్ ప్రధాన డిమాండ్లు.

తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలిలి: 11 నవంబర్ 2026న ఇంటర్మీడియట్ రద్దుపై తీసుకున్న ఏకపక్ష ఆదేశాన్ని తక్షణమే నిలిపివేసి, తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా చట్టం 1971 ప్రకారం యథాతథ స్థితిని కొనసాగించాలి. విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు, అన్ని రాజకీయ పార్టీలతో తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించి, శాసనసభలో విస్తృతంగా చర్చించిన తర్వాతే విద్యా వ్యవస్థపై ఏ నిర్ణయమైనా తీసుకోవాలి.

ఆకునూరి మురళి కమిషన్ నివేదిక & శ్వేతపత్రం: ఆకునూరి మురళి విద్యా కమిషన్ నివేదికను, అడ్వకేట్ జనరల్ న్యాయ అభిప్రాయాన్ని తక్షణమే శాసనసభ, శాసనమండలిలో ప్రవేశపెట్టి బహిర్గతం చేయాలి. ఇంటర్ విలీనం వల్ల లోకల్ హోదాపై పడే ప్రభావాన్ని వివరిస్తూ అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేయాలనీ పేర్కొన్నారు

గురుకుల రూ. 100 కోట్ల బంకర్ బెడ్స్ & రూ. 5,000 కోట్ల టెండర్ల స్కామ్‌పై సిట్టింగ్ జడ్జి విచారణలి: గురుకుల పాఠశాలల్లో రూ. 100 కోట్ల బంకర్ బెడ్ల కొనుగోలు, ఆహార పదార్థాలు, యూనిఫారాల టెండర్లను గుజరాత్ సంస్థలకు కట్టబెట్టిన కుంభకోణంపై సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి, జీవో 17ను తక్షణమే రద్దు చేయాలి. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ పెద్దల కుటుంబ సభ్యుల వాటాలను బహిర్గతం చేయాలన్నారు

స్థానికత రక్షణ & విద్యాశాఖ మంత్రి నియామకంలి: స్థానికత నిబంధనలను మరింత కట్టుదిట్టం చేస్తూ 7 నుండి 10 ఏళ్ల స్థానిక విద్యాభ్యాస నిబంధనను చేర్చేలా అవసరమైతే నూతన రాష్ట్రపతి ఉత్తర్వుల కోసం కేంద్రాన్ని కోరాలి. విద్యాశాఖను సీఎం వద్ద నుండి తప్పించి అర్హులైన పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలి.

బడ్జెట్ & నియామకాలు:లి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి; ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలి.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి.. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి:

ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్ నవంబర్ 22 జన తెలంగాణ



పికెట్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి వైద్య సిబ్బంది, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు సూచించారు.

ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీల్లో తెలంగాణ పోలీస్‌కు రజతం

బిగిల్ విభాగంలో సత్తాచాటిన తెలంగాణ పోలీస్ బృందం

విజేతలను అభినందించిన డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, నవంబరు 22: జన తెలంగాణ

27వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీలు (2026--27)లో రజత పతకం సాధించిన తెలంగాణ పోలీస్ బిగిల్ బృందాన్ని డీజీపీ సీవీ ఆనంద్ అభినందించారు.

జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ పోలీస్ ప్రతిభను చాటడం గర్వకారణమన్నారు.

నవంబరు 16- 20 వరకు హైదరాబాద్ లోని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్ లో జరిగిన ఈ పోటీల్లో

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల, కేంద్ర పోలీస్ బలగాలు బ్యాండ్, బిగిల్ బృందాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ... భవిష్యత్తులో తెలంగాణ పోలీస్ బిగిల్, బ్యాండ్ బృందాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్ది, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

రజత పతకం సాధించిన వారిలో ఎస్. సంతోష్ (ఎజ 1967), ఇంచార్జ్ & కెప్టెన్, కె.స్వామి (ఎజ 2562), ఎస్. వెంకటయ్య (ఎజ 873), జి. వెంకటస్వామి (ఎజ 1427), ఏవీఎస్ భావన రుషి (ఎజ197), పీసీలు కె. రామ్ లాల్ (గ్రూజ 3361), ఎస్.ప్రవీణ్ కుమార్ (గ్రూజ 10250) బృందంలో సభ్యులుగా ఉన్నారు. వీరు రాష్ట్రంలోని వివిధ పోలీస్ బెటాలియన్లు, పోలీస్ శిక్షణ సంస్థలు, హైదరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ లో పని చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఐజీ డా. గజరావు భూపాల్, స్పోర్ట్స్ డిఎస్పి డా. రామారావు తో పాటుగా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పోలీసు బ్యాండ్లకు మళ్లీ పూర్వ వైభవం

- బ్రాస్, పైప్ బ్యాండ్ల బలోపేతానికి డీజీపీ సీవీ ఆనంద్ నిర్ణయం

- ఖాళీల భర్తీ.. ఆధునిక పరికరాలు, ప్రత్యేక అలవెన్సులు

- జిల్లా, బెటాలియన్ స్థాయిల్లోనూ బ్యాండ్ల పునరుద్ధరణ

హైదరాబాద్, నవంబరు 22: జన తెలంగాణ

తెలంగాణ పోలీసు శాఖలో బ్రాస్, పైప్ బ్యాండ్లకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు డీజీపీ సీవీ ఆనంద్ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పోలీసు బ్యాండ్లు కేవలం సంగీత ప్రదర్శనలకే పరిమితం కావని.. క్రమశిక్షణ, ఐక్యత, బలగాల గుర్తింపు, గౌరవానికి ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. జాతీయ పర్వదినాలు, కవాతులు, గౌరవ వందనాలు, శాఖాపరమైన ముఖ్య కార్యక్రమాల్లో బ్యాండ్ల పాత్ర ఎంతో కీలకమన్నారు.

లితగ్గిన సిబ్బంది.. తగ్గిన ఆసక్తి

తెలంగాణ పోలీసు శాఖలో కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన బ్యాండ్లలో సిబ్బంది సంఖ్య క్రమంగా తగ్గుతోంది. కేంద్ర బ్రాస్ బ్యాండ్‌లో 33 మంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 21 మందే ఉన్నారు. కేంద్ర పైప్ బ్యాండ్‌లోనూ పూర్తిస్థాయి సిబ్బంది లేరు. దీంతో పనిచేస్తున్న సిబ్బందిలో నిరుత్సాహం నెలకొనడంతో పాటు కొత్తగా ఈ విభాగాల్లో చేరేందుకు సిబ్బంది ఆసక్తి చూపడం లేదు.

ప్రత్యేక అలవెన్సులు.. ఆధునిక పరికరాలు

ఈ పరిస్థితిని మార్చేందుకు బ్యాండ్లలో ఖాళీలను భర్తీ చేయడం, అవసరమైన ఆధునిక సంగీత పరికరాలను కొనుగోలు చేయడం, బ్యాండ్ సిబ్బందికి ప్రత్యేక అలవెన్సులు అందించడం వంటి చర్యలు చేపట్టనున్నారు. బ్యాండ్‌లో సభ్యత్వం పొందడాన్ని గౌరవప్రదమైన ప్రత్యేక బాధ్యతగా, ప్రతిష్ఠాత్మకంగా తీర్చిదిద్దాలని డీజీపీ భావిస్తున్నారు. కేంద్ర బ్యాండ్లతో పాటు జిల్లా, బెటాలియన్ స్థాయిల్లోనూ బ్యాండ్లను పునరుద్ధరించి బలోపేతం చేయనున్నారు.

ప్రజల ముందూ ప్రత్యేక ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ వేడుకలతో పాటు పోలీసు శాఖ నిర్వహించే ముఖ్య కార్యక్రమాల్లో బ్యాండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. వీటితోపాటు ప్రజల కోసం ప్రత్యేక సంగీత ప్రదర్శనలు నిర్వహించి పోలీసు శాఖకు, ప్రజలకు మధ్య మరింత అనుబంధాన్ని పెంపొందించనున్నారు. పోలీసు శాఖలోని గుర్రపు దళం (మౌంటెడ్ బెటాలియన్) తరహాలోనే బ్యాండ్లకు కూడా పూర్వ వైభవం తీసుకొచ్చి, వాటిని బలగాల గౌరవ ప్రతీకలుగా నిలబెట్టడమే ఈ కార్యక్రమం లక్ష్యం.

శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

పటాన్‌చెరువు నవంబర్ 22 జన తెలంగాణ



పటాన్‌చెరు నియోజకవర్గం: బీరంగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది.

ఈ పవిత్రమైన ప్రతిష్టాపన మహోత్సవానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

యూపీలో సమర సన్నాహం

భాజపా 'ట్రిపుల్ ఎస్ మిషన్'

3 అంశాలపై ప్రత్యేక దృష్టి

నేటి నుంచి విపక్షంలోనూ సమాలోచనలు

దిల్లీ: దేశంలో జనాభాపరంగా అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్‌లో వచ్చే ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనుండటంతో అధికార, విపక్షాలు సన్నాహక కసరత్తుకు శ్రీకారం చుడుతున్నాయి. 'ట్రిపుల్ ఎస్ మిషన్'ను భాజపా సిద్ధం చేస్తోంది. సంఘటన్, సర్కార్, సహయోగి దళ్ అంటూ ఒక ముసాయిదాను తయారు చేసింది. శాంతి-భద్రతలు, మహిళా రక్షణ, అభివృద్ధి పనులను ప్రధానంగా ఎన్నికల ప్రచారంలో లేవనెత్తాలని పార్టీ భావిస్తోంది. పథకాల లబ్ధిదారులకు కలుగుతున్న ప్రయోజనం, సాంస్కృతిక జాతీయవాదం, సైద్ధాంతిక అంశాలను ప్రముఖంగా ఓటర్లలోకి తీసుకువెళ్లనుంది.

యూపీని సమాజ్‌వాదీ పార్టీ పాలించినప్పటితో పోలిస్తే



పాలనలో ఎలాంటి మార్పు వచ్చిందనేది గణాంకాలతో ప్రజల ముందుంచేందుకు కమలనాథులు సమాయత్తమవుతున్నారు. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) కూడా కీలకం కానుంది. అయోధ్యలో రామాలయ విరాళాల చో

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

నేను పీసీసీ అధ్యక్షుడిగా డిజిటల్ మెంబర్‌షిప్ చేపట్టి 90 రోజుల్లో 48 లక్షల మెంబర్‌షిప్ చేయించాం.

గాంధీభవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 22 జనతెలంగాణ

పీసీసీ అధ్యక్షుడిగా నేను బాధ్యతలు చేపట్టిన సమయంలో అనేక మంది పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులను బలవంతంగా, అక్రమ కేసుల ద్వారా కేసీఆర్ బీఆర్ఎస్ కండువాలు కప్పారు.
తెలంగాణలో కాంగ్రెస్ లేదు, మళ్లీ పెరగనివ్వకుండా అడ్డుకుంటానని కేసీఆర్ విర్రవీగాడు
నేను పీసీసీ అధ్యక్షుడిగా డిజిటల్ మెంబర్‌షిప్ చేపట్టి 90 రోజుల్లో 48 లక్షల మెంబర్‌షిప్ చేయించాం.
దేశంలోనే అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించాం. అని
ఆత్మవిశ్వాసాన్ని కేసీఆర్ దెబ్బతీసినప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలు విజయమో, వీర మరణమో అన్నట్లుగా సభ్యత్వం చేయించారు
అత్యధిక సభ్యత్వం చేయించిన ప్రతి ఒక్కరినీ రాహుల్ గాంధీని కలిపించి అభినందింపజేశాం. అని తెలిపారు
కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో 92,35,833 ఓట్లు తెచ్చుకుని 64 సీట్లు గెలుచుకుంది.. ఒక సీటు సీపీఐ గెలిచింది
90 లక్షల ఓట్లు రావడం వెనుక కార్యకర్తల కృషి ఎంతో ఉంది..
పార్టీ కోసం పనిచేసిన అనేక మందికి టికెట్లు ఇచ్చి గెలిపించుకున్నాం. అని
అనేక మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకుల ఇళ్లకు పార్టీ బీ ఫామ్ పంపించాం.
పార్టీ జిల్లా అధ్యక్షులుగా చేసిన 70 శాతం మంది ఇళ్లకు పార్టీ టికెట్ పంపించాం. అని చెప్పారు
అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వాకిటి శ్రీహరి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లాంటి వారు కష్టకాలంలో పార్టీ జెండా మోశారు.. అందుకే వారికి పార్టీ టికెట్లు ఇచ్చి మంత్రులు, ఎమ్మెల్యేలను చేసింది
గాంధీభవన్‌లో సమన్వయం చేసి మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యేగా పోటీ చేయనని చెప్పారు..
పార్టీ కోసం పనిచేస్తానని మహేష్ గౌడ్ ఆ నాడు చెప్పారు.. తర్వాత ఎమ్మెల్సీ అయ్యారు.. ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడు అయ్యారనీ తెలిపారు
పార్టీ టికెట్ రాని అనేక మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. అని
రాహుల్ గాంధీపై విశ్వాసంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఇప్పుడు రెవెన్యూ శాఖ మంత్రి అయ్యారు.
నారాయణఖేడ్ టికెట్‌ను సంజీవరెడ్డి కోసం వచ్చిన బీ ఫామ్‌ను సురేష్ షెట్కర్ వదులుకున్నారనీ గుర్తు చేశారు
కాంగ్రెస్ పార్టీ సురేష్ షెట్కర్‌ను పార్లమెంట్ సభ్యుడిని చేసింది
రాజకీయాల్లో అన్నాచెల్లెళ్లు కూడా ఇప్పుడు కొట్టుకుంటున్నారు.. ఇప్పుడు అందరూ చూస్తున్నారుఅని
రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని నమ్మితే సొమ్ము అవుతుంది.
తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి పదవి చాలా గౌరవమైంది. అని అన్నారు
అనేక మంది హేమాహేమీలు ఈ పదవిలో పనిచేశారు.
బీజేపీ 240 సీట్లు దాటే ప్రసక్తే లేదని గతంలో నేను ఒక ఇంటర్వ్యూలో తేల్చి చెప్పాను.. అదే జరిగిందన్నారు
బీజేపీకి 25 సీట్లు తగ్గి, కాంగ్రెస్‌కు 25 సీట్లు పెరిగి ఉంటే ఇప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండేది
రెండోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.
క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలనీ పిలుపునిచ్చారు
అధికారంలోకి వచ్చేందుకు కావాల్సిన వ్యూహం మేం రూపొందిస్తున్నాం.
ప్రతి ఒక్కరి ప్రవర్తన, మాట తీరును నిశితంగా గమనిస్తున్నాం. ఏ నాయకుడు ముందు ఏం మాట్లాడుతున్నారు.. వెనుక ఏం మాట్లాడుతున్నారో సంపూర్ణంగా పార్టీ దగ్గర సమాచారం ఉందన్నారు
రాజకీయాల్లో బ్యాలెన్స్ షీట్ ఐదేళ్లకు ఒకసారి వస్తుంది
ఎవరి శ్రమ ఎంత ఉందో ఎన్నికల సమయంలో కొలుస్తాం.
కష్టపడిన వాళ్లను గుర్తిస్తాం.. కష్టపడి చెడగొట్టే వాళ్లను కూడా గుర్తుపెట్టుకుంది.. కచ్చితంగా గుర్తుపెట్టుకుంటాం. అని పేర్కొన్నారు
పార్టీ లైన్‌లో ఉంటే ఇంటికి పదవి దానంతట అదే వస్తుందనీ
పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన 65 మందికి పదవులు ఇచ్చాం..
గాంధీభవన్ చుట్టూ తిరిగినంత మాత్రాన, ఢిల్లీలో తిరిగినంత



మాత్రాన పదవులు వస్తాయనుకోవడం అపోహ మాత్రమే. అని తెలిపారు
వెళ్లాల్సింది ఢిల్లీకి కాదు.. వెళ్లాల్సింది గ్రామాలు, తండాలు, పేదల దగ్గరకు
పేదలకు ఆత్మబంధువు అయిన వాళ్లే కాంగ్రెస్ నాయకులు అవుతారనీ చెప్పారు
పార్టీ పట్ల చూపించే చిత్తశుద్ధి, శ్రమతోనే పదవులు వస్తాయి.
హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బల్మూర్ వెంకట్‌తో నామినేషన్ వేయించాం. అని
తన రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టి ఆ నాడు బల్మూర్ వెంకట్ పోటీ చేశారు
హుజూరాబాద్‌లో 3,700 ఓట్లు మాత్రమే ఆ నాడు వచ్చినా, ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో 64 సీట్లు వచ్చేదాకా సాగింది.. దీనికి కారణం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.
ఎస్సీ వర్గీకరణను అమలు చేసి ఉపకులాల మధ్య సఖ్యత తెచ్చాం. అని తెలిపారు
జంతువులకు కూడా దేశంలో లెక్క ఉంది.. కానీ బీసీలకు మాత్రం లెక్క లేదు.
95 ఏళ్ల తర్వాత తెలంగాణలో కులగణన చేసి చూపించాం. అని
అన్ని చట్టాలు, న్యాయస్థానాల ముందు నిలబడేలా కులగణన చేశాం.
కులగణనలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలబడిందన్నారు
తెలంగాణను చూసి కులగణన చేయాలని కేంద్రానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు.
గిగ్ వర్కర్ల కోసం మొదటిసారి తెలంగాణ చట్టం చేసింది.. దేశంలో మొదటి ప్రభుత్వం మనదే.. అని
ఎన్టీఆర్ తరం, వైఎస్సార్ తరం, కేసీఆర్ తరం... నాలుగు దశాబ్దాల్లో అమలు చేసిన అన్ని పథకాలను కొనసాగిస్తూనే మరికొన్ని చేస్తున్నాం. అని
రోజుకు 37 లక్షల మంది ఆడబిడ్డలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.. 13 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించాం.
కోటి మంది మహిళలకు చీరలు అందించాం. అని
25 వేల కోట్ల రైతు రుణమాఫీ.. 36 వేల కోట్ల రైతు భరోసా నిధులు ఇచ్చాం.
95 వేల కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోళ్లు చేసి రైతు ఖాతాల్లో వేశాం
4,75,000 మందికి కొత్తగా పింఛన్లు ఇచ్చాం అని
ఒంటరి మహిళలకు వందకు వంద శాతం పింఛన్లు ఇచ్చాం.
8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.. 2.25 లక్షల ఇళ్లు పూర్తి చేసి గృహప్రవేశాలు చేశారు.
గతమే కానీ భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందనీ మండిపడ్డారు
తప్పుడు ప్రచారాన్నే నమ్ముకుని అధికారంలోకి వస్తామని అనుకుంటోంది
కృష్ణా, గోదావరి నీళ్లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.
సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కు వస్తా.. నెత్తి మీద కాలు పెట్టి తొక్కుతా అని చెప్పాను
గతంలో గజ్వేల్‌లో దళిత, గిరిజన దండోరా వేసి కేసీఆర్‌ను ఫామ్‌హౌస్‌కు పంపాం.
మరోసారి అధికారంలోకి వస్తామని సిద్దిపేటలో మరోసారి చెప్పా.
గత సమావేశాల్లో బీఆర్ఎస్ వాళ్లు వాళ్లంతట వాళ్లే బట్టలు విప్పుకుని అసెంబ్లీ ముందు నిలబడ్డారనీ గుర్తు చేశారు
మొన్న అంగీనే విప్పించా.. ఈసారి లాగు కూడా విప్పిస్తా. అని హరీష్ రావుకు గొలుసు మీద ఉన్న సోయి తెలంగాణ ప్రజల మీద లేదు
అగ్గిపెట్టె దొరకనోడు మంత్రి అయ్యాడు.. అగ్గిపెట్టె దొరికిన శ్రీకాంతాచారి అమరుడయ్యాడు.
అగ్గిపెట్టె దొరకని అగ్గిపెట్టె రావు గుడిబండలా తయారయ్యాడనీ
మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. కార్యకర్తలు అధికారంలోకి తెస్తారు
సంక్రాంతి తర్వాత ప్రజల్లోకి వస్తాం. అని పేర్కొన్నారు
కరువును ఎదుర్కోవడానికి, పార్టీని బలోపేతం చేయడానికి అన్ని వ్యూహాలు సిద్ధం చేస్తున్నాం..
3,700 నుంచి 92 లక్షల ఓట్లు తెచ్చిన కార్యకర్తలు మన దగ్గర ఉన్నారు.
వచ్చే ఎన్నికల్లో కోటి ఓట్లతో 90 సీట్లు గెలుస్తాం. అని తెలిపారు
కోటి కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా అమలు చేస్తున్నాం.
52 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. అని
3.42 కోట్ల మందికి ఆరు కిలోల సన్న బియ్యం ఇస్తున్నాం.
బీఆర్ఎస్ నాయకులు కూడా మనం ఇచ్చిన సన్నబియ్యం తింటున్నారు. అని అన్నారు
బీఆర్ఎస్ నాయకుల ఆడపడుచులు మనం ఇచ్చే ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారనీ
బీఆర్ఎస్ నాయకుల ఇళ్లలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో వెలుగులు వస్తున్నాయి.
బీఆర్ఎస్ వాళ్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం.
పార్టీలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్నాం. అని వివరించారు
ఇస్తున్న పథకాలను ప్రజలకు పార్టీ శ్రేణులు గుర్తు చేయాలి.
మంచిని మైక్‌లో చెప్పండి.. చెడును చెవిలో చెప్పాలనీ
ప్రజలకు మనం ఏం చేశామో చెప్పాలి.
మహిళా సంఘాలకు 75 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు మంజూరు చేశాం.. రెండు వేల కోట్ల రూపాయలను వడ్డీ కింద ప్రభుత్వం చెల్లించింది.
కోటి మంది ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేయబోతున్నాం.. తెలిపారు
అచ్చంపేట దగ్గరలో సేవాలాల్ మందిరాన్ని నిర్మించబోతున్నాం. అని
జ్యోతిబా ఫూలే దంపతులు, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశాం.
పండుగ సాయన్న విగ్రహాన్ని పెట్టుకోబోతున్నాం.
బలహీన వర్గాల నుంచి వచ్చి స్ఫూర్తిని ఇచ్చిన మహనీయుల విగ్రహాలు పెట్టాలని ఏనాడు కేసీఆర్ అనుకోలేదనీ దుయ్యబట్టారు
కాళేశ్వరంలో చేసిన పాపాలు కడుక్కోవడానికి సచివాలయానికి కేసీఆర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టారు.
నేను కార్యకర్తల నాయకుడిని.. వాళ్ల ఆలోచన నాకు తెలుసు..
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని మాత్రమే కార్యకర్తలు కోరుకుంటారు.. పదవులు కాదు అని
15 ఎంపీ సీట్లు గెలిచి రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తాం..
సామా రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలకు పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ టికెట్లు ఇచ్చింది.. వారిద్దరూ పార్టీ కోసం కష్టపడ్డారు. అని గుర్తు చేశారు
పార్టీ కోసం పనిచేసిన వాళ్లకు అడగకుండానే ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చాం.
నిరాశలో ఉన్న నేతలకు భవిష్యత్తులో తప్పకుండా గుర్తింపు లభిస్తుంది
పిల్లి గుడ్డిది అయితే ఎలుక ఎదురుగా వచ్చి డిస్కో డ్యాన్స్ చేస్తుంది. అని పేర్కొన్నారు
చూసీ చూడనట్లు ఉంటే కొంత మంది నాయకులు ఇలాంటి వ్యవహారాలు చేస్తుంటారు.
గతంలో టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ వరుసగా పదేళ్ల పాటు అధికారంలోకి వచ్చాయి.. ఇప్పుడు వరుసగా పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది
రాహుల్ గాంధీని ప్రధానిని చేసే బాధ్యత తెలంగాణ కాంగ్రెస్ నేతలు భుజాన వేసుకోవాలన్నారు
ఇందిరా గాంధీ చివరి శ్వాస విడిచినప్పుడు మెదక్ ఎంపీగా ఉన్నారు.
కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తెలంగాణ ఎప్పుడూ అండగా ఉందనీ
ఇప్పుడు కూడా రాహుల్ గాంధీకి అండగా ఉండాలి..
కాంగ్రెస్ పార్టీ జెండాను మోసి రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దాం.. అని అన్నారు

కార్మికుల సంక్షేమం, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్రాల సమన్వయం కీలకం



చింతన్ శిబిరంలో తెలంగాణ ఉపాధి కార్యక్రమాలను వివరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి
కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో పాటు పలు రాష్ట్రాల కార్మిక శాఖ మంత్రుల హాజరు
టామ్‌కామ్ ద్వారా 14,850 మందికి విదేశాల్లో ఉద్యోగాలు
ఓవర్సీస్ ఉద్యోగాల కోసం రూ.50 కోట్లు.. విదేశీ భాషల శిక్షణకు రూ.20 కోట్లు
టామ్‌కామ్ సేవలను అభినందించిన చింతన్ శిబిరం

హైదరాబాద్ నవంబరు 22 జన తెలంగాణ

కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, యువతకు దేశీయ, అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం కీలకమని రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో శ్రామిక శక్తిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందని తెలిపారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కార్మిక, ఉపాధి శాఖ మంత్రుల రెండు రోజుల చింతన్ శిబిరంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో కార్మికుల సంక్షేమం, ఉపాధి కల్పన, విదేశీ ఉద్యోగాల అవకాశాల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ఉత్తమ విధానాలను వివరించారు.

టామ్‌కామ్ ద్వారా విదేశీ ఉద్యోగాల కల్పనలో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, మహిళలకు పెద్దఎత్తున అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించడం, విదేశీ ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, భద్రతకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ అభినందించారు. విదేశీ ఉపాధి రంగంలో టామ్‌కామ్ అందిస్తున్న సేవలు, సాధిస్తున్న ఫలితాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా ఇప్పటివరకు 16 దేశాల్లో 14,850 మందికి విదేశీ ఉద్యోగాలు కల్పించినట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ పరిధిలో 2015లో ఏర్పాటైన టామ్‌కామ్‌కు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ విదేశీ ఉద్యోగ నియామకాల కోసం ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీగా గుర్తింపు ఇచ్చిందన్నారు. వైద్యం, నిర్మాణం, రవాణా సహా పది రంగాల్లో విదేశీ ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నట్లు వివరించారు.

విదేశీ ఉపాధిని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ స్కీమ్ (సీఎంఓఈఎస్) కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందని మంత్రి వెల్లడించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థులు టామ్‌కామ్ ద్వారా విదేశీ ఉద్యోగాలు పొందేందుకు వీసా, ప్రయాణ ఖర్చుల్లో 50 శాతం వరకు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. విదేశీ భాష ఆధారంగా ఉద్యోగాలకు వెళ్లే అభ్యర్థులకు భాషా శిక్షణ లేదా వీసా, ప్రయాణ ఖర్చుల్లోనూ 50 శాతం వరకు సాయం అందించేలా పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు.

విదేశాల్లో ఉద్యోగాలు పొందాలనుకునే యువతకు జర్మన్, జపనీస్, ఇంగ్లిష్ భాషల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.20 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఈఎఫ్ఎల్‌యూ)తో టామ్‌కామ్ భాగస్వామ్యం కుదుర్చుకుందని వివరించారు. రాష్ట్రంలోని ఆరు క్లస్టర్లలో ప్రయోగాత్మకంగా ఉచిత జర్మన్ భాషా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో దేశంలోనే తొలి రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని జర్మన్ భాషా పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

టామ్‌కామ్ ద్వారా గల్ఫ్ దేశాలతో పాటు యూకే, జర్మనీ,జపాన్, ఇజ్రాయెల్, కెనడాలో ఉద్యోగాలు పొందిన వారిలో 90 శాతం మంది మహిళలేనని మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంతర్జాతీయ ఉపాధి రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు.

విదేశీ ప్రభుత్వాలతో నేరుగా భాగస్వామ్యాలు కుదుర్చుకుంటూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జర్మనీ ఫెడరల్ ఎంప్లాయ్‌మెంట్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకుని ట్రిపుల్ విన్ కార్యక్రమం ద్వారా వైద్యరంగ నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. జర్మనీలోని లోయర్ సాక్సోనీ ప్రభుత్వంతోనూ లెటర్ ఆఫ్ ఇంటెంట్ కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్ ప్రభుత్వ పరిధిలోని పాపులేషన్ అండ్ ఇమ్మిగ్రేషన్ అథారిటీ (పీఐబీఏ) ద్వారా నిర్మాణ రంగ కార్మికుల నియామకాల కోసం ఎన్ఎస్‌డీసీ ఇంటర్నేషనల్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. తెలంగాణలోని కేంద్ర విదేశాంగ శాఖ గుర్తింపు పొందిన రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలతోనూ కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు.

నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో భాగస్వామ్యాలను బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందం ఇటీవల జపాన్‌లో పర్యటించినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రిన్సిపాల్, విద్యార్థికి జపాన్ పారిశ్రామిక రంగం, అక్కడి పని సంస్కృతిని ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ అనుభవం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ అంతర్జాతీయ ఉద్యోగాలపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు..

విదేశాలకు వెళ్లే కార్మికుల సమస్యలు, సందేహాలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో 24 గంటలూ పనిచేసే వలస కార్మికుల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు. విదేశీ ఉద్యోగాల పేరుతో మోసాలకు గురికాకుండా అభ్యర్థులకు సరైన మార్గదర్శనం, సహకారం అందించడమే దీని లక్ష్యమన్నారు.

దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న కెరీర్ లాంజ్‌లను టామ్‌కామ్ వంటి రాష్ట్ర ప్రభుత్వ సంస్థలతో అనుసంధానించాలని మంత్రి సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం అభ్యర్థులు డబ్బులు చెల్లించే ముందే ఉద్యోగ ఆఫర్ నిజమైనదా? రిక్రూట్‌మెంట్ సంస్థకు అనుమతి ఉందా? ఉద్యోగానికి అవసరమైన అర్హతలు, శిక్షణ, ఖర్చుల వివరాలేమిటి? అనే విషయాలు తెలుసుకునేలా కెరీర్ లాంజ్‌లు ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. నేషనల్ కెరీర్ సర్వీస్, లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ స్టాక్ ద్వారా ధ్రువీకరించిన విదేశీ ఉద్యోగ ఖాళీలు, అర్హతల వివరాలను రాష్ట్రాలకు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ఉపాధి కార్యాలయాల ద్వారా అర్హులైన అభ్యర్థులను గుర్తించి, వారికి కౌన్సెలింగ్, శిక్షణ, ఉద్యోగ నియామకాల్లో సహకారం అందించవచ్చన్నారు. ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

చింతన్ శిబిరం రెండో రోజు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్) వన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఉద్యోగార్థులు, రాష్ట్ర ఉపాధి పోర్టళ్లు, ప్రైవేటు ఉద్యోగ వేదికలను ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా దీన్ని రూపొందించారు. ఇందులో వాయిస్ బాట్, చాట్ బాట్‌తో పాటు ఉద్యోగ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా మధ్య అంతరాన్ని గుర్తించే ఆక్యుపేషనల్ షార్టేజ్ ఇండెక్స్‌ను అందుబాటులోకి తెచ్చారు.

కార్మికుల జీవనోపాధి వివరాలతో పాటు ఆహార భద్రత, ఆరోగ్య రక్షణ, జీవిత బీమా, ప్రమాద, అంగవైకల్య రక్షణ, పింఛను వంటి ఐదు సామాజిక భద్రతా అంశాలను అనుసంధానించే ఈ-శ్రమ్ లైవ్‌హెడ్ ప్రొఫైల్ మాడ్యూల్‌ను కూడా ప్రారంభించారు.

యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో దేశవ్యాప్తంగా జైపూర్, లూధియానా, భువనేశ్వర్, కాన్పూర్, బెంగళూరు, వారణాసి, హైదరాబాద్, గువాహటిలో ఏర్పాటు చేసిన ఎనిమిది కెరీర్ లాంజ్‌లను కేంద్ర మంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ వృత్తుల వర్గీకరణ (ఎన్‌సీఓ-2015) , గ్రీన్ ఉద్యోగాలకు సంబంధించిన ప్రచురణను కూడా ఆవిష్కరించారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే, వివిధ రాష్ట్రాల మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు ఈ చింతన్ శిబిరంలో

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్‌లో జరిగిన చర్చలు తెలంగాణ అభివృద్ధికి దోహదపడతాయి

రోడ్లు, మౌళిక సదుపాయాల అభివృద్ధికి ఆధునిక సాంకేతికతను వినియోగించుకునే అంశాలపై నాలుగు రోజుల పాటు విస్తృత చర్చలు
ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ముందస్తు సన్నాహక వేదికగా ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు
వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులకు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేశాం
ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ నిర్వహణకు సహకరించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్: నవంబర్ 22 జన తెలంగాణ

హైదరాబాద్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (×=జ) వార్షిక సదస్సు విజయవంతంగా ముగియడం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.
దేశ నలుమూల నుంచి 3,500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్న ఈ సదస్సు రహదారుల మౌలిక సదుపాయాలు, ఇంజినీరింగ్ ఆవిష్కరణలు,రోడ్డు భద్రత,సుస్థిర అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చించేందుకు గొప్ప వేదికగా నిలిచిందన్నారు.
నాలుగు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో మొత్తం 19 సాంకేతిక సమావేశాలు నిర్వహించామని,నాణ్యమైన, సురక్షితమైన రహదారుల నిర్మాణం-హైవే ఇంజినీరింగ్ లో



నూతన ఆవిష్కరణలు,ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే రహదారుల నిర్మాణం,ఆధునిక పద్ధతులు,మల్టీమోడల్ ట్రాన్స్పోర్టేషన్-వివిధ రవాణా వ్యవస్థల సమన్వయం,రహదారి భద్రత-ప్రమాదాల నివారణ, ప్రాణాల రక్షణ లాంటి పలు కీలకమైన అంశాలపై తదితర అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయని మంత్రి పేర్కొన్నారు.
ఈ సదస్సులో జరిగిన చర్చలు, నిపుణుల సూచనలు, సాంకేతిక పరిజ్ఞానంపై జరిగిన మేధోమథనం తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు.ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాలు త్వరలో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రీ సమ్మిట్ గా నిర్వహించామని తెలిపారు.
దేశ నలుమూలల నుండి హాజరైన ప్రతినిధులకు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని, సంప్రదాయాలను,వంటకాలను పరిచయం చేయడంతో పాటు కళాకారుల ప్రదర్శనల ద్వారా మన సంస్కృతి, కళా వైభవాన్ని చాటిచెప్పామని తెలిపారు.
ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర రోడ్డు,రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ,ఆర్ అండ్ బి సెక్రటరీ,ఆర్ అండ్ బి అధికారులు,పోలీస్,జీహెచ్ఎంసీ అధికారులు, కార్యక్రమం విజయవంతంలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.
నూతనంగా ఎన్నికైన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

కార్తీక మాసం ప్రత్యేకం.. అరుణాచల యాత్రకు ప్రత్యేక బస్సు ప్రారంభం

జగిత్యాల నుంచి అరుణాచలానికి బయలుదేరిన భక్తులకు



కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) జగిత్యాల డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరుణాచల ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్ర సూపర్ లగ్జరీ బస్సును ఆదివారం ఘనంగా ప్రారంభించారు.

జగిత్యాల బస్ డిపో ఆవరణలో డిపో మేనేజర్ ఎన్. రమేష్, చీఫ్ ఇన్‌స్పెక్టర్ జి.పి. సింగ్‌తో పాటు ఆర్టీసీ సిబ్బంది బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎన్. రమేష్ మాట్లాడుతూ.. భక్తుల కోరిక మేరకు తక్కువ ఖర్చుతో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్ర ప్యాకేజీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ యాత్ర ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు జగిత్యాల డిపో నుంచి ప్రారంభమై కరీంనగర్, సిద్దిపేట, హైదరాబాద్ మీదుగా కొనసాగనుంది. నవంబర్ 23న కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దర్శనం అనంతరం వెల్లూరులోని స్వర్ణ దేవాలయాన్ని దర్శించుకుంటారు. నవంబర్ 24న తెల్లవారుజామున తిరువణ్ణామలైలోని శ్రీ అరుణాచలేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని స్వామివారి దర్శనం, గిరిప్రదక్షిణ నిర్వహించిన అనంతరం రాత్రి తిరుగు ప్రయాణమవుతారు. నవంబర్ 25న ఉదయం గద్వాల్‌లోని శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని అదే రోజు రాత్రికి జగిత్యాలకు చేరుకుంటారు. ప్రైవేట్ వాహనాలతో పోలిస్తే ఆర్టీసీ ప్రత్యేక ఆధ్యాత్మిక యాత్రలు భక్తులకు సౌకర్యవంతంగా, భద్రతతో కూడిన ప్రయాణాన్ని అందిస్తాయని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్టీసీ అధికారులు, పర్యవేక్షకులు, డ్రైవర్లు, కండక్టర్లు, డిపో సిబ్బంది, అరుణాచల యాత్రకు బయలుదేరిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న త్రిపుర గవర్నర్, చిన్నజీయర్ స్వామి

ప్రముఖుల రాకతో భద్రకాళి ఆలయంలో సందడి



వరంగల్ నగరంలోని చారిత్రక ప్రసిద్ధ శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, ధర్మకర్తలు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం గవర్నర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేదపండితులు మహదాశీర్వచనం అందించి అమ్మవారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి కూడా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ధర్మకర్తలు, అర్చకులు వేదస్వస్తి, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. తొలుత గోకులంలోని గోవులకు ప్రదక్షిణ చేసి పశుగ్రాసం అందించిన స్వామివారు, వల్లభ గణపతిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహామండపంలో భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.స్వామివారి ప్రవచనాన్ని భక్తులు ఆసక్తిగా ఆలకించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వరంగల్



పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అమ్మవారిని దర్శించుకున్నారు.ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు.

వార్షిక పవిత్రోత్సవ మహోత్సవ...



గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు ది.21.11.26 నుండి ది.24.11.26 వరకు కార్యక్రమంలో భాగముగా ది.21.11.26 శనివారం సాయంత్రం 6:30 నిమిషముల నుండి భగవత్ ప్రార్థన విశ్వక్షన పూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం మృత్యుం గ్రహణ హోమం మాయాసూత్ర బంధం కార్యక్రమములతో ప్రారంభించబడినది అని ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు ధర్మకర్తల మండలి చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసియున్నారు. ఈ కార్యక్రమంలు ఆలయ అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు గారి పర్యవేక్షణలో శ్రీ కుమార్ ఆచార్యులు వారి శిష్య బృందము చే అత్యంత వైభవోపేతముగా నిర్వహించబడుచున్నవి అని అదేవిధంగా ది.22.11.26 ఆదివారం ఉదయం యాగశాల ప్రవేశం ద్వారపూజ కుంభారాధన పవిత్ర ఆదివాసము పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించబడుచున్నవి అని కావున గుడివాడ పట్టణ భక్తులు మరియు ప్రజలు సదరు పవిత్రోత్సవ కార్యక్రమంలో పాల్గొని



శ్రీ స్వామి వారిని దర్శించుకుని పునీతులు కాగలరని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులు నిమ్మగడ్డ వెంకట రామకృష్ణారావు, చందు శ్రీనివాసరావు, పిచ్చేటి రాజేశ్వరరావు, వేదాంతం కృష్ణవేణి, కొడాలి విజయలక్ష్మి, గూడపాటి సుజాత, పంతంగి హేమ, జోగి సాంబశివరావు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కొరటా వారి వివాహ కార్యక్రమం లో పాల్గొన్న యెనుముల కేశవరెడ్డి



మాచర్ల పట్టణంలోని వాణి విద్యానికేతన్ (పిడబ్ల్యూడి కాలనీ) నిర్వాహకులు కొరటా వెంకట రమణ, అంజనీకుమారి ల కుమారుడు మనోజ్ కుమార్ వివాహ వేడుక నెహ్రూనగర్ లోని వివిఎన్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుక కు మాచర్ల నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆత్మీయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాధరణి మురళి పలువురు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

కొరటా వారి వివాహ కార్యక్రమం లో పాల్గొన్న గురు ప్రసాద్



మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడి కాలనీ నందు గల వాణీ విద్యానికేతన్ నిర్వాహకులు కొరటా వెంకట రమణ, అంజనీ కుమారి ల కుమారుడు మనోజ్ కుమార్ వివాహ వేడుక నెహ్రూనగర్ లోని వివిఎన్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు మాడెబోయిన గురుప్రసాద్ కుటుంబ సమేతంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వెల్దుర్తి జడ్పీటీసీ గా ప్రమాణ స్వీకారం చేసిన బత్తుల అంకమరావు



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జడ్పీటీసీ గా పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారం చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మేడమ్ అంకమరావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో నిధులు కేటాయింపులో కీలక పాత్ర వహించాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.

విన్నకోట గ్రామ సర్పంచిగా జ్యోతిర్మయి ఏక గ్రీవం...



మండలంలోని విన్నకోట గ్రామ సర్పంచిగా మానికొండ జ్యోతిర్మయితో పాటు 10వార్డు మెంబర్లు ఏకగ్రీవమ య్యాయని ఎన్నికల అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సాగునీటి డిసి చైర్మన్ పాలేటి నాగాంజనేయులు, జనసేన జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, గుడ్లవల్లేరు ఏఎంసీ వైస్ చైర్మన్ కోనపురెడ్డి వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ



వెల్దండ మండల కేంద్రానికి చెందిన అన్నెపు లక్ష్మమ్మ (లింగమయ్య) కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి స్థానిక సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా ఆదివారం భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తాం. లబ్ధిదారులు నాణ్యతతో ఇంటిని నిర్మించుకోవాలని అన్నారు.లబ్ధిదారురాలు అన్నెపు లక్ష్మమ్మ మాట్లాడుతూ ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి, సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, కార్యదర్శి గిరి,వార్డు సభ్యులు మారేపల్లి మంజుల శ్రీను, ముదికొండ కవిత రమేష్, పిల్లి దేవేందర్, ఎస్.శేఖర్,నాయకులు ఎండి రషీద్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదేపల్లి మల్లయ్య , బొక్కల శ్రీనివాస్, మట్ట భరత్ , గడ్డం వెంకటయ్య, మల్లేష్ , శివ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై అవాకులు చెవాకులు మాట్లాడితే ఖబర్దార్

రాష్ట్ర గిరిజన హక్కుల పోరాట సమితి శంకర్ నాయక్



గిరిజన కులస్తులపై అవాకులు చెవాకులు పేలిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మై పతి అరుణ్ కుమార్ రాష్ట్ర గిరిజన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బాణావత్ శంకర్ నాయక్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఆదివారం మండల కేంద్రంలోని గిరిజన భవనంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్ నాయక్ మాట్లాడారు.. స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ ఉద్య మంలో లంబాడాలు తమ ప్రాణా లను పణంగా పెట్టా రని అన్నారు.అనవసరంగా గిరిజనులపై విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.తమ సమస్యలపై ప్రజాస్వామ్యబ ద్ధంగా కొట్లాడాలి కానీ ఇతరుల కులాలపై విమర్శలు చేయడం మానుకో వాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మాజీ మండలాధ్యక్షు డు హరి కిషన్ నాయక్ సర్పంచ్ లు రమేష్ నాయక్ రవీందర్ నాయక్ గణ్యా నాయక్ గిరిజన సంఘం నాయకులు పంతుల నాయక్ అరుణ్ నాయక్ లాలు నాయక్ నర్సింగ్ నాయక్ శ్రీను నాయక్ రఘు నాయక్ సుధీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

హుజూర్నగర్ పట్టణం ఎన్టీఆర్ కాలనీ నివాసి,రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యుడు సుతారి మేస్త్రి షేక్ చాంద్ గారు

కొంతకాలంగా అనారోగ్యానికి గురై నిన్న రాత్రి స్వర్గస్తులైనారు



వారి మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహం పై పూలతో నివాళులర్పించిన, రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎరగాని నాగన్న గౌడ్, జిల్లా ఐఎన్టీయూసీ కార్యదర్శి చలిగంటి జానయ్య,జిల్లా రాజీవ్ గాంధీ బిల్డింగ్ వర్కర్స్ గౌరవ అధ్యక్షులు బంకా శ్రీనివాస్ రెడ్డి, మండల అత్బఖ అధ్యక్షులు మేళ్లచెరువు మొక్కంటి,పట్టణ అధ్యక్షులు మద్దం నాగేందర్, మహిపాల్ మేస్త్రి ఉద్దండుసాహెబ్,ఫరీద్, లు వారికి సంతాపం వ్యక్తం చేసినారు, ఈ సందర్భంగా నాగన్న గౌడ్ గారు మాట్లాడుతూ స్వర్గీయ చాంద్ గారు గత 45 సంవత్సరాలుగా సీనియర్ సుతారి మేస్త్రి గా పనిచేయుచు ఎంతోమంది కార్మికులకు తన నైపుణ్యాన్ని నేర్పి తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడిపినారని యూనియన్ కి వారు సేవలందించినారని వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నానని వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని వారు తెలిపినారు,

జక్కుల మల్లయ్య గారి ఆధ్వర్యంలోహుజూర్ నగర్ నియోజకవర్గం నేడింజర్ల మండలం నూతన యాదవ సంఘం కమిటీ ఎన్నిక



హుజూర్నగర్ కాన్జెన్సీ నేరేడుచర్ల మండలం సమావేశం లో నూతన కమిటీ ఎన్నిక చేయబడినది అధ్యక్షులుగా జంగిలి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా మామిడి శ్రీనివాస్ గారు కార్యదర్శిగా కొర్ర పెడతా సైదులు మరో కార్యదర్శిగా ఎలాబోయిన వెంకటయ్య గారుగారుకోశాధికారి మెండేజానయ్య గారు ఎన్నుకోబడినారు ఈ సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల మల్లయ్య గారుఎన్నిక కాబడిన వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది హాజరైన వారు జాల గురవయ్య జక్కుల రమేష్ జక్కులజయరామ్ పండగ కొరివి వీరయ్య మండల నాయకులు దాసారం ఎంపిటిసి ఎక్స్ గొడ్డేట్టివెంకన్న మాజీ సర్పంచ్ జడ వెంకటయ్య గారు ఎలారామయ్య గారు కొండ ఎంకన్న గారు ఇతర నాయకులు పాల్గొన్నారు

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సోమవారం నవంబర్ 23, 2026

వైభవంగా "డేంజర్ బాయ్స్" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్, ఈ నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

జన తెలంగాణ సినిమా



వికాస్ ఉత్తయ్య, రాధా భగవతి, అశ్విన్ హసన్, రాఘవ్ కొడబాద్రి, మిథున్ తీర్థహళ్లి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా "డేంజర్ బాయ్స్". ఈ చిత్రాన్ని యశశ్విని క్రియేషన్స్ వి.జి.మంజునాథ్ -- పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించారు. అభిజిత్ తీర్థహళ్లి దర్శకత్వం వహించారు. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాకు సునాద్ గౌతమ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ అందించారు. ఈ నెల 27న "డేంజర్ బాయ్స్" సినిమా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. శనివారం సాయంత్రం హైదరాబాద్ లో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

హీరో వికాస్ ఉత్తయ్య మాట్లాడుతూ - మా సినిమా కథాంశం దట్టమైన అటవీ ప్రాంతంలో జరుగుతుంది. ఇలాంటి నేపథ్య చిత్రాల షూటింగ్ చాలా వరకు సెట్స్ లో చేస్తారు. మేము మాత్రం నిజమైన అడవిలో షూటింగ్ చేశాం. ఈ సినిమా కన్నడలో 40 సినిమాలతో పోటీ పడుతూ రిలీజై ఆరు వారాలు హౌస్ ఫుల్స్ తో ప్రదర్శింపబడింది. ఇది ఓటీటీలో కాదు థియేటర్ లో ఎక్సిపీరియన్స్ చేయాల్సిన సినిమా. అందుకే ఓటీటీకి ఇవ్వకుండా తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నాం.అన్నారు.

నటి హరిణి మాట్లాడుతూ - నేను ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ లో మీకు కనిపించలేదు. నేను ఎలాంటి క్యారెక్టర్ ఈ సినిమాలో చేశాను అనే సందేహం రావొచ్చు. చాలా ఇంట్రెస్టింగ్ గా ఉండే పాత్రలో మిమ్మల్ని ఆకట్టుకోబోతున్నా. అన్నారు.

నటుడు మిథున్ తీర్థహళ్లి మాట్లాడుతూ - నేను ఈ చిత్రంలో గాబ్రి అనే క్యారెక్టర్ లో నటించాను. ఏమాత్రం ధైర్యం లేకుండా పిరికివాడిగా కనిపించే పాత్ర నాది. ప్రతి విషయంలో భయపడే అతను ఈ కథలో జరిగే అనేక సంఘటనల్లో ఎలా రియాక్ట్ అవుతాడు అనేది ఆసక్తికరంగా ఉంటుంది. నా క్యారెక్టర్ మీ అందరికీ నచ్చుతుంది. అన్నారు.

నటుడు అశ్విన్ హాసన్ మాట్లాడుతూ - ఆర్టిస్టులుగా అంతగా పేరు లేని మాకు ఈ సినిమా కన్నడలో మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఈ సినిమా కంటెంట్ మీద నమ్మంతో మా ప్రొడ్యూసర్ ఎవరికీ రైట్స్ అమ్మకుండా ఆయనే రిలీజ్ చేసుకుంటున్నారు. ఈ నెల 27న మార్నింగ్ షో మా సినిమా ఫ్రీగా మీరు చూడొచ్చు. అన్నారు.

డిస్ట్రిబ్యూటర్ అచ్చిబాబు మాట్లాడుతూ - ఈ సినిమా కంటెంట్ మీద గట్టి నమ్మకం ఉంది. ఆ నమ్మకంతోనే తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నాం. ఈ సినిమా కన్నడలాగే తెలుగులో కూడా ఆదరణ పొందుతుందని ఆశిస్తున్నాం. అన్నారు

డైరెక్టర్ వి సముద్ర మాట్లాడుతూ - కన్నడ నుంచి మనకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాలు తెలుగులోకి వచ్చి విజయాలు సాధిస్తున్నాయి. "డేంజర్ బాయ్స్" సినిమా కర్ణాటక అంతటా ఘన విజయం సాధించింది. ఈ సినిమాకు తెలుగు ఆడియెన్స్ కూడా సక్సెస్ చేస్తారని అనుకుంటున్నా. ఈ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ నెల 27న మార్నింగ్ షోస్ అన్ని థియేటర్స్ లో ఫ్రీగా చూపించబోతున్నారు. అన్నారు.

డైరెక్టర్ అభిజీత్ తీర్థహళ్లి మాట్లాడుతూ - నాకు తెలుగు సినిమా అంటే ఇష్టం. ఇలాంటి పెద్ద పరిశ్రమ ఉన్న తెలుగులో మా సినిమా రిలీజ్ చేయాలని ముందుకొచ్చాం. "డేంజర్ బాయ్స్" కన్నడలో పెద్ద విజయం సాధించింది. ప్రేక్షకులు హ్యూజ్ రెస్పాన్స్ ఇచ్చారు. తెలుగు ఆడియెన్స్ కూడా మా సినిమాను బాగా ఆదరిస్తారని నమ్ముతున్నాం. మా సినిమాలోని ముగ్గురు కుర్రాళ్లు మా కర్ణాటకలో జాతిరత్నాలు లాంటి వాళ్లు. ఈ నెల 27న థియేటర్స్ లో "డేంజర్ బాయ్స్" చూడండి. అన్నారు.

ప్రొడ్యూసర్ వి.జి. మంజునాథ్ మాట్లాడుతూ - మా "డేంజర్ బాయ్స్" సినిమా ట్రైలర్, ప్రమోషనల్ కంటెంట్ మీ అందరి నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. థియేటర్స్ లో కూడా ఇదే రెస్పాన్స్ మా మూవీకి అందిస్తారని నమ్ముతున్నాను. కన్నడలో దక్కిన విజయమే తెలుగులోనూ రిపీట్ కావాలని కోరుకుంటున్నా. తెలుగు ఆడియెన్స్ మంచి కంటెంట్ ను ఎప్పుడూ సక్సెస్ చేస్తుంటారు. మా సినిమాను కూడా సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాం. ఈ నెల 27న మార్నింగ్ షోస్ అన్ని థియేటర్స్ లో ఫ్రీగా ప్రేక్షకులకు చూపించబోతున్నాం. అన్నారు.

ఈ చిత్రాన్ని ఎమ్ జి మూవీస్ అచ్చిబాబు తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్

ఉత్తమ నటుడు రణ్‌వీర్.. 'ధురంధర్'కు అవార్డుల మోత..



దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026 అవార్డులను శుక్రవారం ప్రకటించారు. రణ్‌వీర్‌సింగ్ కథానాయకుడిగా ఆదిత్యధర్ దర్శకత్వంలో వచ్చిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' అవార్డుల మోత మోగించింది. ఉత్తమ నటుడి అవార్డు రణవీర్ సింగ్‌ను వరించింది. ఇక 'సయారా'లో నటనకు గానూ ఉత్తమ నటి అవార్డును అనీత్ పడ్డా సొంతం చేసుకుంది. ఉత్తమ చిత్రంగా 'ధురంధర్' నిలిచింది. ఇంటర్నేషనల్ ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ప్రముఖ గాయని టేలర్ స్విఫ్ట్ ఎంపికయ్యారు. సంగీత ప్రతిభ, పాటల రచనా నైపుణ్యం, అంతర్జాతీయ సాంస్కృతిక ప్రభావం, లైవ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానికి ఆమె అందించిన సేవలను గుర్తిస్తూ టేలర్ స్విఫ్ట్‌కు ఈ పురస్కారాన్ని కమిటీ ప్రకటించింది.

దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ద్వారా భారతీయ సినిమా, వినోద రంగానికి చెందిన ప్రతిభావంతులను గుర్తించి అవార్డుతో సత్కరిస్తున్నారు. భారతీయ సినిమా పితామహుడిగా ప్రసిద్ధి చెందిన దాదాసాహెబ్ ఫాల్కే పేరు మీద ఈ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. సినీ నిర్మాణం, కళలు, వినోద రంగాలకు సంబంధించిన వివిధ విభాగాల్లో విశేష కృషి చేసిన వారికి ఈ వేదికపై పురస్కారాలను అందిస్తున్నారు.

ఫాల్కే అవార్డు విజేతలు వీళ్లే

ఉత్తమ చిత్రం: ధురంధర్
ఉత్తమ నటుడు: రణ్‌వీర్ సింగ్ (ధురంధర్)
ఉత్తమ నటి: అనీత్ పడ్డా (సయారా)
ఉత్తమ దర్శకుడు: ఆదిత్య ధర్ (ధురంధర్)
ఉత్తమ సహాయ నటుడు: వినీత్ కుమార్ సింగ్ (ఛావా)
ఉత్తమ ప్రతినాయకుడు: అక్షయ్ ఖన్నా (ధురంధర్)
హాస్య ప్రధాన పాత్రలో ఉత్తమ నటుడు: రితేశ్ దేశ్‌ముఖ్ (హౌస్‌ఫుల్ 5)
ఉత్తమ సంగీత దర్శకుడు: శాశ్వత్ సచ్‌దేవ్ (ధురంధర్)
క్రిటిక్స్ బెస్ట్ ఫిల్మ్: కాంతార: చాప్టర్1
క్రిటిక్స్ బెస్ట్ యాక్టర్: రిషబ్‌శెట్టి (కాంతార: చాప్టర్1)
క్రిటిక్స్ బెస్ట్ యాక్టర్: యామి గౌతమ్‌ధర్ (హక్)
ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్: ఆదిత్యధర్, జ్యోతి దేశ్‌పాండే, లోకేశ్‌ధర్: ధురంధర్
ఉత్తమ కొరియోగ్రఫీ: శాండీ మాస్టర్ (కూలీ-మోనికా బెలూసీ)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్: అరవింద్ ఎస్.కశ్యప్ (కాంతార: చాప్టర్1)
ఉత్తమ్ స్క్రీన్‌ప్లే అండ్ డైలాగ్: రీషు నాథ్ (హక్)
ఉత్తమ గేయ రచయిత: ఇర్షద్ కమిల్ (సయారా)
ఉత్తమ నేపథ్య గాయకుడు: ఫహీమ్ అబ్దుల్లా (సయారా)
ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్: కరణ్ ఆజ్లా
సాంగ్ ఆఫ్ ది ఇయర్: సయారా
కమెడియన్ ఆఫ్ ది ఇయర్: సామే రైనా
అవుట్‌స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఇన్ మ్యూజిక్ ఇండస్ట్రీ: ఇళయరాజా
అవుట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఇన్ ఫిల్మ్ ఇండస్ట్రీ: కమల్‌హాసన్
ఉత్తమ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ : అవతార్: ఫైర్ అండ్ యాష్
ఉత్తమ దర్శకుడు (ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్): వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్
ఉత్తమ నటుడు (ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్): మైకేల్ బి.జోర్డాన్ (సిన్నర్స్)
ఉత్తమ నటి (ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్): జెస్సీ బక్లే (హ్యామ్‌నెట్)
అవుట్ స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఇన్ గ్లోబల్ సినిమా: జేమ్స్ కామెరూన్
ఉత్తమ లఘు చిత్రం: మాధురి - ఎండ్ ఈజ్ బిగినింగ్ (సయీద్ షాహిద్ ఖాన్)
ఉత్తమ లఘు చిత్రం (ద్వితీయ) - జహాన్ - ది లాస్ట్ గిఫ్ట్ (రాహుల్ శెట్టి)
ఉత్తమ షార్ట్ ఫిల్మ్ (సెకండ్ రన్నరప్) - ఇన్ హాఫ్ (జోర్జే మోరిస్)
ఉత్తమ షార్ట్ ఫిల్మ్ (థర్డ్ రన్నరప్) - టీ కొట్టు 83 (సాయి హరిణి వసంత్)

ఓటీటీ విజేతలు వీళ్లే

ఉత్తమ వెబ్‌సిరీస్: ది బ్యాలిలి ద్స్‌ఆఫ్ బాలీవుడ్
ఉత్తమ దర్శకుడు: ఆర్యన్‌ఖాన్ (ది బ్యాలిలి ద్స్‌ఆఫ్ బాలీవుడ్)
ఉత్తమ నటుడు: జైదీప్ అహ్లావత్ (పాతాళ్ లోక్: సీజన్2)
ఉత్తమ నటి: షెఫాలీ షా (దిల్లీ క్రైమ్ సీజన్3)
ఉత్తమ సహాయ నటుడు: వినయ్ పాఠక్ (గ్రామ్ చికిత్సాలయ)
ఉత్తమ ప్రతినాయకురాలు: హ్యుమా ఖురేషి (దిల్లీ క్రైమ్ సీజన్3)
టెలివిజన్ సిరీస్ ఆఫ్ ది ఇయర్: తారక్ మెహతా కా ఉల్టా ఛష్మా
ఉత్తమ నటుడు (టెలివిజన్ సిరీస్): అమర్ ఉపాధ్యాయ్ (క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2)
ఉత్తమ నటి (టెలివిజన్ సిరీస్): స్మృతి ఇరానీ (క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2)

సంగీత పరిశ్రమలో లైంగిక వేధింపులు.. బాధితులు ముందుకు రావాలి: చిన్మయి

ఇంటర్నెట్ డెస్క్: కర్ణాటక సంగీత రంగంలో ప్రసిద్ధి చెందిన వయోలిన్ విద్వాంసుడు హెచ్.ఎన్. భాస్కర్ (ఎ.చీ. దీక్షుంఎుతీ) అమెరికాలో అరెస్ట్ కావడంతో ఒక్కసారిగా వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. మైనర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై గాయని చిన్మయి ఎక్స్ వేదికగా వరుస పోస్ట్‌లు పెట్టారు.

మొదట ఈ వ్యవహారంపై బాధితులకు మద్దతుగా పోస్ట్ పెట్టిన చిన్మయి (జష్ఠఅఅఎుఎఅ).. తర్వాత తనకు బాధితుల నుంచి ఎన్నో మెసేజ్‌లు వస్తున్నాయని తెలిపారు. "ఈ శాస్త్రీయ సంగీత వయోలిన్ విద్వాంసుడి బాధితుల కథలు చాలా ఉన్నాయి. వాటిని బయటపెట్టే పరిస్థితిలో నేను లేను. వారి కథలను వెల్లడించడం, స్క్రీన్‌షాట్లు పోస్ట్ చేయడం వంటివి చేయలేను. ఈ వ్యక్తి గురించి గతంలోనూ ఆరోపణలు బయటకు వచ్చాయి. అతనితో కలిసి పనిచేసే మహిళలతో సహా కర్ణాటక సంగీత రంగానికి చెందిన వారు ఎవరూ దీనిపై స్పందించలేదు. 'మళ్లీ ఇలాంటిది జరిగితే నాకు చెప్పండి' అని వారంతా బాధితులతో అనే పరిస్థితి ఏర్పడింది".



"బాధితులు చాలా చిన్న వయసు వాళ్లు. ఈ కేసుల్లో కొన్ని పోక్సో చట్టం పరిధిలోకి వస్తాయి. మీకు సరైన న్యాయసహాయం అందేలా చేస్తాను. సానుభూతితో, సున్నితంగా వ్యవహరించే న్యాయవాదుల వద్దకు మిమ్మల్ని తీసుకెళ్తాను. దయచేసి మీరంతా ఒక్కటై ముందుకు వచ్చి కేసు నమోదు చేయండి. మీకు మద్దతు లభిస్తుంది" అని తన పోస్ట్‌లో చిన్మయి రాసుకొచ్చారు. ఇక ధైర్యం చేసి ముందుకొచ్చిన బాధితులకు కృతజ్ఞతలు తెలిపిన ఆమె.. ఈ వ్యవహారంలో న్యాయం కోసం పోరాడాలని కోరారు.

'ఇఫి'లో సింగ్ గీతం మరింత ప్రత్యేకం!

ప్రయోగాత్మక చిత్రాల దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 94 ఏళ్ల వయసులో తీసిన చిత్రం 'సింగ్ గీతం'. ఇందులోని పాత్రధారుల సంభాషణలన్నీ పాటల రూపంలోనే వినిపించడం ఈ సినిమా పరంగా ఆయన చేసిన మరో ప్రయోగం. దాంతో పాటు ఓ చక్కటి సందేశాన్ని కూడా దీని ద్వారా అందించారు సింగీతం. ఐకమత్యం, త్యాగం, ప్రకృతి పరిరక్షణ ఎంత ముఖ్యమో చెబుతూనే దురాశ కారణంగా ఎలాంటి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందో ఈ చిత్రంలో చూపించారు. ఇప్పుడు ఈ చిత్రం గోవాలో జరుగుతున్న 57వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేదుకల్లో ఆదివారం సాయంత్రం రెడ్ కార్పెట్ గౌరవాన్ని దక్కించుకుని ప్రత్యేకంగా ప్రదర్శితమైంది. ఈ సందర్భంగా ఈ చిత్ర నిర్మాత, ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ 'ఈనాడు సినిమా'తో ప్రత్యేకంగా ముచ్చటించారు.

'సింగ్ గీతం'కు 'ఇఫి' గౌరవం దక్కడం ఎలాంటి అనుభూతినిచ్చింది?

చాలా సంతోషంగా అనిపించింది. సింగీతం కుమార్తె సుధా కార్తీక్ ఈ ప్రదర్శనకు మా చిత్రబృందంతో కలిసి హాజరుకావడం మరింత ఆనందాన్నిచ్చింది. ఎక్కువమందికి మా చిత్రాన్ని చేరువ చేసే అవకాశం ఈ చిత్రోత్సవంతో దక్కింది.

ఇలాంటి సమయంలో సింగీతం ఉంటే మరింత సంతోషించేవారు కదా!

అవును. ఆయన ఈ సమయంలో ఉంటే చాలా ఆనందపడేవారు. ఆయన లేని లోటు తీర్చలేనిది. సింగీతం 'ఇఫి'కి చాలాసార్లు వచ్చారు. ఆయన భార్యతో కలిసి హాజరై దేశ విదేశాలకు చెందిన ఎన్నో చిత్రాలను చూసేవారట. ఆయన తరచూ వచ్చే 'ఇఫి'కి 'సింగ్ గీతం' ఎంపిక కావడం మాకు మరింత ప్రత్యేకం.

మరిన్ని చిత్రోత్సవాలకు ఈ సినిమాని పంపించే ఆలోచనలు ఉన్నాయా?



ప్రపంచవ్యాప్తంగా వీలైనంత ఎక్కువమంది ఈ సినిమాని చూడాలనేది మా కోరిక. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడికి ఈ సినిమాని పంపిస్తాం. 'ఇఫి' లాంటి చిత్రోత్సవాలు నవతరం ఫిల్మ్ మేకర్స్‌కు ఎలాంటి అవకాశాల్ని అందిస్తాయి?

చూడటానికి అవకాశం లేని ఎన్నో సినిమాలను ఇక్కడ చూడొచ్చు. అదే సమయంలో ఎంతోమంది గొప్ప ఫిల్మ్‌మేకర్స్‌ని కలవచ్చు. అభిప్రాయాల్ని పంచుకోవచ్చు. యువతరం ఫిల్మ్‌మేకర్స్‌కి ఇలాంటి చిత్రోత్సవాలు ఎంతో నేర్పిస్తాయి. ఫిల్మ్ ఫెస్టివల్స్ ద్వారా అవకాశాలు, బిజినెస్... లాంటి విషయాల మాట ఎలా ఉన్నా ప్రపంచ సినిమాల్ని ఒకేచోట ఆస్వాదించే అరుదైన అవకాశం దక్కుతుంది.

ఏఐ దుర్వినియోగంపై కఠిన చర్యలు చేపట్టండి: కిషన్‌రెడ్డికి చిరంజీవి వినతిపత్రం



కృత్రిమ మేధ (ూ×) దుర్వినియోగం, డీప్‌ఫేక్‌లు, డిజిటల్ మోసాల నుంచి రక్షణ కల్పించేందుకు మెరుగైన భద్రతా చర్యలు తీసుకోవాలని అగ్రకథానాయకుడు చిరంజీవి (జష్ఠఅతీఅయవజఅ) కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందించారు.

ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో జరిగిన సమావేశం అనంతరం, ఆయన సూచన మేరకు ఈ వినతిపత్రాన్ని అందించినట్లు చిరంజీవి తాజాగా తన సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు. ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ సృష్టిస్తున్న డీప్‌ఫేక్ వీడియోలను అడ్డుకునేందుకు కఠినమైన రక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డికి (ఖఅంష్ణుఅ =వనఎఎ) చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. సంబంధిత మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుని ఈ అంశాలను ముందుకు తీసుకెళ్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కళాకారుల గౌరవం, వ్యక్తిగత గుర్తింపు, సృజనాత్మక హక్కులను కాపాడటంతో పాటు ప్రతి పౌరుడి భద్రతను పరిరక్షించడం అందరి బాధ్యత అని చిరంజీవి అభిప్రాయపడ్డారు.

సినీ కుటుంబమంతా ఒక్కటి కావాలి : చిరంజీవి

నవంబర్ 2న చిరంజీవి, రామ్ చరణ్.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను (ూఎఅ ష్ణుష్ణ) మర్యాదపూర్వకంగా కలిశారు. డీప్‌ఫేక్ టెక్నాలజీల దుర్వినియోగంపై ఆయనతో చర్చించారు. "మా ఆందోళనలను అమిత్‌షా అర్థం చేసుకున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని తక్షణమే పరిశీలించి, మరిన్ని చర్యలు, కఠినమైన శిక్షలను ప్రవేశపెట్టే దిశగా కృషి చేస్తుందని మాకు హామీ ఇచ్చారు" అని చిరు అప్పుడు పోస్ట్ పెట్టారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775